ఐక్య ఉపాధ్యాయ

THE LARGEST CIRCULATED TELUGU EDUCATIONAL MONTHLY

హైదరాబాద్ పికెటింగ్ దృశ్యం

ఫిబ్రవరి, 1997
వెల రూ. 3-50

సంపుటి : 23
సంచిక : 2

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక



పి. ఆదమ్స్, విశాఖపట్నం

డి. వి. చంద్రశేఖర్, ప.గో

వి. సూర్యప్రకాశరావు

జి. చెంగత్రాయ మందడి

యస్. శంకరరావు,

ఎ. వి. రామాచారి

యం.వి. జోగారావు.

సి.హెచ్. మేలయ్య,



కె. నారాయణమూర్తి,

చేని కృష్ణమూర్తి, లక్ష్మి,

పి. శివశంకర్ నెల్లూరు

వేంకటేశ్వర్లు, తిరుపతి,

డి. సుబ్బరామయ్య,

జి.జానకిరామరాజు,

యన్./యస్.యం. మూర్తి,



కె. నాగచంద్రుడు,



కె. శ్రీనివాసరావు,



యం. సత్యనారాయణ

యస్. కె. మౌలానా.

పి. జగన్మోహనరావు,



యం. ప్రకాశరావు

వి. గంగాధరరావు,



కె. మహాలక్ష్మి,

వి. గోపాలకృష్ణయ్య,



టి. సుబ్రహ్మణ్యం.

IUV01A360

IKYA UPADHAYA

YEARLY SUBSCRIPTION 40-00

SINGLE COPY 3.50

IKYA UPADHYAYA
Palparthivari Street,
Vijayawada - 520 002.

Grams : UTIYEF Phone : VJA 63763; HYD 7636840

ఐక్యఉపాధ్యాయ

సంపాదక వర్గము

కొమ్మారెడ్డి కేశవరెడ్డి
ప్రధాన సంపాదకులు

అప్పారి వెంకటస్వామి
దాచూరి రామిరెడ్డి
మోతుకూరి నరహరి
వి. బాలసుబ్రహ్మణ్యం

సంపుటి - 23 ఫిబ్రవరి - 1997 సంచిక - 2

యు.టి.యఫ్. సప్తమ మహాసభలు జయప్రదం చేయండి

సంపాదకీయం

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ 1974 ఆగష్టు 10న చారిత్రక అవసరంగా ఏర్పడిన సంస్థ. ప్రాంతీయ అడ్డుగోడలు బ్రద్దలుకొట్టి కేడరు వారి విభేదాలు వెనక్కు నెట్టి, మానేజిమెంటు వైరుధ్యాలు రూపుమాపి అఖిల ఆంధ్రప్రదేశ్ సమైక్యతా సంస్థగా ఆవిర్భవించింది.

రాష్ట్రంలో 70,000 సభ్యత్వంతో ఏకైక పెద్ద సంస్థగా ఎదిగి, ప్రభుత్వ గుర్తింపు, జాయింట్ స్టాఫ్ కౌన్సిలులో సభ్యత్వం పొంది, పత్రికలో అగ్రస్థానం, ప్రచురణల విభాగాలలో ప్రధమస్థానం, అకడమిక్ విషయాలలో ఆదర్శప్రాయంగా కృషి చేసి, అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తూ పురోగమిస్తున్న సంస్థ యు.టి.యఫ్.

అన్ని పరీక్షా సమయాలలోను ఉపాధ్యాయుల పక్షాన నిలిచి, వారి జీతాల పెరుగుదలకు, వారి జీవితాల మెరుగుదలకు, శక్తి కొలది కృషి చేసి వారి హృదయాలలో శాశ్వత స్థానాన్ని పొందిన సంస్థ యు.టి.యఫ్.

గత ముప్పది సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న అనేక సౌకర్యాలు హరించాలని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు నేడు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఎక్కడాలేని అప్రంటిస్ విధానం రాష్ట్రంలోనే మొగ్గ తొడిగింది. పేరా టీచర్లు పార్టుటైం టీచర్లను నియమించాలని ప్రభుత్వం అనుకుంటున్నది. తిరిగి డిటెన్షన్ విధానం, 3వ తరగతి నుండి ఇంగ్లీషు గురించిఆలోచనలు జరుగుతున్నాయి.

అవినీతి అన్ని రంగాలకు వ్యాపించింది. దేశం అంతర్జాతీయ సంస్థల అదుపులో, అప్పుల వూబిలో కూరుకుపోయి వున్నది. పాలకులు కుంభకోణాల రొంపిలో మునిగి వున్నారు. విద్యను కూడా ప్రయివేటు పరం చేయాలనే ప్రభుత్వ పథాకాల కారణంగా, సామాన్యునికి విద్య గగన కుసుమం కానున్నది.

ఇట్టి పరిస్థితులలో ప్రకాశం జిల్లాలో ఒంగోలులో మన మహాసభలు జరుగుతున్నాయి. మన మహాసభలు ప్రతిదీ ఒక ప్రత్యేకత సంతరించుకున్నది. 1974 రాజమండ్రి, 1977 ఖమ్మం, 1981 భీమవరం, 1986 విజయవాడ, 1989 నెల్లూరు, 1993 గుంటూరులోను మహాసభలు జరిగాయి, ప్రస్తుతం ఒంగోలులో జరుగుతున్న మహాసభలతో తీరప్రాంతంలో బలమైన అన్న జిల్లాలలో మహాసభలు జరినట్లవుతుంది.

ప్రస్తుతం ఒంగోలులో జరిగే మహాసభలు అతి కీలకమైన సమయంలో జరుగుతున్నాయి. నేడు విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలకు అది పరిష్కారమార్గాలు చూపే విధంగా, చర్చలు గోష్ఠులు సెమినార్లు నిర్వహించాలనుకుంటున్నాము. ప్రత్యేక డాక్యుమెంట్లు ప్రవేశపెట్టి చర్చించాలను కొంటున్నాము.

పదివేలమంది ప్రతినిధులు మహాసభలకు వస్తారు. మహాప్రదర్శనలో పాల్గొంటారు. సెమినార్లు చర్చలలో తమ అభిప్రాయాలు వెల్లడిస్తారు. ప్రజల, ప్రభుత్వ విధానాలలో ఇది మార్పు తెస్తుంది భవిష్యత్ పోరాటానికి మహాసభలు ఎంతో వుపయోగపడతాయి. అట్టి మహాసభలలో తాము పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

వార్తా ప్రపంచం

కేంద్ర 5వ పే కమీటి సిఫార్సులు

కేంద్ర ప్రభుత్వం నియమించిన పే కమీటి ఛైర్మన్ జస్టిస్ రత్న వేల్ పాండ్యన్ జనవరి 30 గురువారం తన రిపోర్టు ప్రభుత్వానికి అందజేశారు. 1094 ఏప్రిల్‌లో నియమించిన కమిటి 1997 జనవరి నాటికి తన రిపోర్టు ఇచ్చింది. 1996 జనవరి నుండి రిపోర్టు అమలు జరుపమని సిఫార్సు చేసింది.

ఈ కమీటి తన సిఫార్సులలో రిటైరుమెంటు వయస్సు 58 నుండి 60 సం॥రాలు గాను, ఇంటి అద్దె, సి.సి.ఎ.లను పెంచుతూ, మహిళలకు మెటర్నిటి శలవు 130 రోజులు వుండాలని భార్యలకు పురుడు వస్తే భర్త సహకరించాలి కాబట్టిభర్తకు పెటర్నటి శలవుయివ్వాలని కమిటి సిఫార్సు చేసింది. మహిళలకు ఉద్యోగాలలో చేరే వయస్సు 35 ఏళ్లకు పెంచాలని చెప్పింది.

ఇక ఇంటి అద్దె ఎ.1. నగారాలలో 30 శాతంగా ఇతర నగరాలలో 15 శాతంగా వుండాలని, పదవి విరమణ తర్వాత నిల్వ వున్న సెలవు 300 రోజుల వరకు అమ్ముకునే సౌకర్యం కల్పించాలని, సగం జీతం అమ్ముకునే నిబంధనలు మార్చాలని, భవిష్యత్‌లో శాశ్వత పే కమిటీని నియమించి ప్రతి పదిసంవత్సరాలకు ఒకసారి పే రివిజన్ జరుపాలని సిఫార్సు చేసింది.

చివరి నెలలో తీసుకున్న జీతములో 67 శాతం పెన్షనుగా యివ్వాలని, పెన్షను గ్రాట్యుటీలపై సీలింగ్ ఎత్తివేయాలని, ప్రభుత్వ ఉద్యోగులు చనిపోతే చెల్లించే ఎక్స్‌గ్రేషియో హేతుబద్ధంగా వుండాలని, ప్రభుత్వ ఉద్యోగులకు కొన్ని హాస్పటల్సు ప్రతి నగరంలో ఏర్పాటు చేయాలని, అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలలో పనిచేసే ఉద్యోగస్తులకు ప్రాజెక్టు అలవెన్సులు వుండాలని కమిటీ సిఫార్సు చేసింది.

ఇక కమిటీ మిగిలిన అన్ని విషయాలపై ఉద్యోగులకు వున్న హక్కులపై దాడి చేసింది. వారానికి ఆరురోజులు పనిదినాలుగా వుండాలని, రెండో శనివారం సెలవు యధావిధిగా వుండాలని, ఆదివారం వారం సెలవుగాక సం॥రములో రిపబ్లిక్ డే, స్వాతంత్ర్యదినం, గాంధీ జయంతి ఈ మూడే మామూలు సెలవులుగా వుండాలని మిగిలిన 14 రోజులు ఐచ్ఛిక శలవులుగా వుండాలని కమిటీ సిఫార్సు చేసింది. ప్రధాన మంత్రి తప్ప మరే ఇతర నాయకులు మరణించినా సెలవులు ప్రకటించరాదని, ఓవర్ టైములు రద్దు చేయాలని సిఫార్సు చేసింది.

ప్రస్తుతం ఖాళీగా వున్న 3,50,000 పోస్టులు రద్దు చేయాలని పదేళ్ళలో 30 శాతం వుద్యోగాలను రద్దు చేయాలని కూడా కమిటీ సిఫార్సు చేసింది. కనీసవేతనం రు. 2,440/-, గరిష్ట వేతనం రు. 26,000/-గా చేసి వేతనాలలోని వ్యత్యాసాలను 12 రెట్లుగా మార్చింది. ఇది ఐదు అంతరాలు మించరాదని మనం ఆందోళన చేస్తున్న విషయం మీకు తెలుసు. అన్ని అలవెన్సులు, పెన్షను పన్ను పరిధిలోకి వస్తాయని సిఫార్సు చేసింది. ప్రతి పోస్టుకు పదవీ కాలం నిర్ణయించాలని చెప్పింది.

51గా వున్న పే స్కేళ్ళు 34కు క్రింది విధంగా తగ్గించింది.

వరుస సంఖ్య	ప్రస్తుత స్కేలు	గ్రేడ్	సవరించిన స్కేలు	స్పేన్
1.	750-12-870-14-940	S-1	2440-40-3200	19
2.	775-12-871-14-1025	S-2	2550-45-3540	22
3.	800-15-1010-20-1150	S-3	2650-50-4000	27
4.	825-15-900-20-1200	S-4	2750-55-4400	30
5.	950-20-1150-25-1400			
	950-20-1150-25-1500			
	1150-25-1500	S-5	3050-70-4590	22
6.	975-25-1150-30-1540			
	975-25-1150-30-1660	S-6	3200-85-4900	20
7.	1200-30-1440-30-1800			
	1200-30-1560-40-2040			
	1320-30-1560-40-2040	S-7	4000-100-6000	20
8.	1350-30-1440-40-1800			
	50-2200			
	1400-40-1800-50-2300	S-8	4500-125-7000	20
9.	1400-40-1600-50-2300			
	60-2600			
	1600-50-2300-60-2660	S-9	5000-150-8000	20
10.	1640-60-2600-75-2900	S-10	5500-175-9000	20
11.	2000-60-2120	S-11	6500-200-6900	2
12.	2000-60-2300-75-3200			
	2000-60-2300-75-3200			
	100-3500	S-12	6500-200-10500	20
13.	2375-75-3200-100-3500			
	2375-75-3200-100-3500			
	125-3750	S-13	7000-225-11500	20
	2500-4000-ప్రపోజ్డ్ న్యూ ప్రీ రివైజ్డ్ స్కేలు	S-14	7500-250-12000	18
14.	2300-75-2800-100-4000			
	2300-100-2800	S-15	8000-275-13500	20
15.	2630/- ఫిక్సడ్	S-16	9000/- fixed	
16.	2630-75-2780	S-17	9000-275-9550	2
17.	3150-100-3350	S-18	10325-325-10975	2
18.	3000-125-3625			
	3000-100-3500-125-4500			
	3000-100-3500-125-5000	S-19	10000-325-15200	16
19.	3200-100-3700-125-4700	S-20	10650-325-15850	16
20.	3700-150-4450			
	3700-125-4700-150-5000	S-21	12000-375-16500	12
21.	3950-125-4700-150-5000	S-22	12750-375-16500	10
22.	3700-125-4950-150-5700	S-23	12000-375-18000	16
23.	4100-125-4850-150-5300			
	4500-150-5700	S-24	14300-400-18300	8
24.	4800-150-5700	S-25	15100-400-18300	8
25.	5100-150-5700			
	5100-150-6150			
	5100-150-5700-200-6300	S-26	16400-450-20000	8
26.	5100-150-6300-200-6700	S-27	16400-450-20900	10
27.	4500-150-5700-200-7300	S-28	14300-450-22400	18
28.	5900-200-6700			
	5900-200-7300	S-29	18400-500-22400	8
29.	7300-100-7600	S-30	22400-525-24500	4
30.	7300-200-7500-250-8000	S-31	22400-600-26000	6
31.	7600/- fixed			
	7600-100-8000	S-32	24050-650-26000	3
32.	8000/- fixed	S-33	26000/- fixed	-
33.	9000/- fixed	S-34	30000/- fixed	-

కథలు - గేయాలు

మానవత్వం పరిమళించే

- పోచిరాజ సోముశంకరరావు, పెదపట్నం లంక.

నాలుగు దారుల కూడలిలో నిలబడి ఉన్నాడు నాగరాజు. అవినీతి, అన్యాయం, అక్రమం, నీతి ఈ నాల్గు దారులలో ఎటు పయనించాలి ? మొదటి మూడు దారులు శరీరానికి హాయినిస్తాయి. మనస్సును కష్టపెడతాయి. నీతి అనేదారి శరీరాన్ని కష్టపెడుతుంది. మనస్సును ఆహ్లాదపరుస్తుంది.

ఇన్నాళ్ళు ఎటువంటి అక్రమ పద్దతులు అవలంబించకుండానే ఆఫీసులో సీనియర్ క్లర్క్ స్థాయికి ఎదిగాడు. ఇప్పుడు తను లంచం తీసుకొని ఒక ముసలి, రిటైర్డ్ ఉద్యోగిని బాధపెట్టాలి. అలా చేస్తే వచ్చే లాభం? తను తిరిగి ఆ డబ్బు లంచంగా ఇస్తే కొడుక్కి ఉద్యోగం వస్తుంది. "సరే! కాలం గొప్పది. అది ఏమి నిర్ణయిస్తుందో చూద్దాం" అనుకుంటూ ఆటోలో ఆఫీసుకు బయలుదేరాడు నాగరాజు.

ఆటో కదుల్తోంది. నాగరాజు మది పరిపరివిధాల పోతోంది. ఈలోగా తన మదిలో మంచి, చెడుల ప్రతిరూపాలు తన ప్రక్క చెరొకవైపు కూర్చున్నాయి వాటి వాదనలు మొదలుపెట్టాయి. జడ్జి అవతారం దాల్చి ఆలకిస్తున్నాడు నాగరాజు.

మానవత్వం : ఇంతకాలం నీతి తప్పని మీరు కొడుక్కి ఉద్యోగం విషయంలో లొంగిపోతున్నారే!?

దానవత్వం : కొడుకు జీవితం ముఖ్యమా? నీతి, నియమాలు ముఖ్యమా?

మానవత్వం : విలువల కున్న విలువ తెలియక అలా మాట్లాడుతున్నావు.

దానవత్వం : విలువలకు హారతులిచ్చి కొడుకు ఇంట దీపం ఆర్పేస్తారా ?

మానవత్వం : తన శక్తి మీద తాను పైకి రావాలిగానీ తండ్రిచే తప్పు చేయించేవాడు కొడుకేనా?

దానవత్వం : నువ్వు ఏ యుగంలో ఉన్నావో తెలుసా?

మానవత్వం : యుగాలు మారినా న్యాయం మారదు. తప్పు ఒప్పు కాదు ఎన్నటికీ

దానవత్వం : "నలుగురితో నారాయణా" అన్నారు. వినలేదా?

మానవత్వం : సముద్రం ఉప్పగా ఉందని చేప ఉప్పగా లేదే!!

దానవత్వం : సూక్తులు వీనుల విందుగా ఉంటాయి. కడుపు నిండే ఉపాయం ఆలోచించు.

"స్టాప్" బిగ్గరగా అరిచాడు నాగరాజు ఇంక ఆలకించే ఓపిక లేక ఆఫీసూ వచ్చింది. ఆ "స్టాప్"తో ఆటో ఆగింది.

ఒక నిర్ణయానికి వచ్చిన వాడిలా నాగరాజు ఆఫీసులోకి అడుగు పెట్టాడు. "బాబూ నా విషయం ఏం చేసారు?" ఎదురుపడి అడిగాడు ముదుసలి.

"ఆఁ సాయంత్రం వచ్చి నీ కాగితాలు పట్టుకెళ్ళు. అప్పటికి రడీ చేస్తాను" అన్నాడు నాగరాజు.జీవితంలోని మొత్తం తృప్తి అంతా ఇప్పుడే కల్గినట్లు ఆనందంగా వెళ్ళాడు ఆ ముదుసలి.

వాలంటరీ రిటైర్మెంటు దరఖాస్తుతో బాస్ వద్దకు నడిచాడు నాగరాజు. తప్పుకు తావులేని రాజమార్గాన్ని ఎంచుకున్నాడు. కొడుక్కి ఉద్యోగం. తనకో కొత్త ఉద్యోగం "మనుమలను ఆడించటం".

కూడలిలో మొదటి మూడుదారులు వెలవెలపోయాయి. నీతిమార్గం కళకళలాడుతోంది. మానవత్వం పరిమళించింది.

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యా ఫెడరేషన్
7వ విద్యా వైజ్ఞానిక మహాసభలు

ప్రకాశంజిల్లా ఒంగోలు - కార్యక్రమం

7-3-1997 శుక్రవారం కార్యక్రమాలు

ఉదయం గం. 9-00 రాష్ట్ర సెక్రటేరియట్ సమావేశం
సాయంత్రం గం. 2-00 లకు రాష్ట్ర కార్యవర్గ సమావేశం

8-3-1997 శనివారం

ఉదయం గం. 9-00 లకు
జాతీయ పతాక ఆవిష్కరణ
ఉద్యమ పతాకావిష్కరణ
గత మహాసభల పతాకాల స్వీకరణ
అమరవీరులకు శ్రద్ధాంజలి
ఎగ్జిబిషన్‌ల ప్రారంభం
ఉదయం గం. 10-30లకు
ప్రారంభ సభ
స్వాగతం
అధ్యక్షోపన్యాసం
స్వాగతోపన్యాసం
ముఖ్యఅతిధి ప్రసంగం
ప్రారంభకులు
సందేశాలు
మధ్యాహ్నంగ 3.00లకు మహాప్రదర్శన
సాయంత్రం గం. 5-00లకు బహిరంగ సభ
రాత్రి గం. 8-00లకు
సాంస్కృతిక ప్రదర్శనలు

9-3-1997 తేదీ కార్యక్రమాలు :

ఉదయం గం. 8.00లకు ప్రతినిధుల సభ
నివేదికల ప్రతిపాదన
ఉదయం గం. 10.00లకు విద్యామహాసభ
మధ్యాహ్నంగ 2.00లకు మహిళా సదస్సు
మధ్యాహ్నంగ గం. 3.30 లకు ప్రజాచైతన్య సదస్సు
సాయంత్రం గం. 6.00 లకు సాహిత్య సదస్సు
రాత్రి గం. 8.00లకు సాంస్కృతిక ప్రదర్శనలు
రాత్రి గం. 8.00లకు 24వ వార్షిక జనరల్ కౌన్సిలు

10.3.1997 తేదీ కార్యక్రమాలు

ఉదయం గం. 8.00లకు
ప్రతినిధుల సభ
ఉద్యమ నిర్మాణ సమీక్ష
మధ్యాహ్నం గం. 2.00లకు
నిబంధావళి సవరణలు తీర్మానములు
సాయంత్రం గం. 4.30
ముగింపు సభ

మహాసభలకు కేంద్ర రాష్ట్ర ఇతర రాష్ట్రాల మంత్రులను, ప్రజాప్రతినిధులను, అధికారులను, విద్యావేత్తలను, ప్రముఖులను, ఇతర రాష్ట్రాల, ఈ రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రతినిధులను ఆహ్వానించాము. వివరాలతో ప్రోగ్రాం పేపరు విడిగా వస్తుంది.

ఇట్లు
ఆహ్వాన సంఘం

జన్మభూమి

- ఎయమర్తి రమణయ్య

జన్మభూమి అన్నది
స్వర్గం కంటె మిన్న అది
మన రాష్ట్రం మనదేశం
అన్న మనసు గొప్పది
ప్రతి ఒక్కరు అందరికై
అందరు ప్రతి ఒక్కరికై
పాటుపడడమన్నది
సంఘధర్మ మవుతుంది
మనసులేని రోజున
మనిషి మనిషి కాడులే
పరులకొరకు పనిచేసే
మనిషే మాధవుడులే
అందరు మనసోదరులే
అన్ని ఊళ్లు మనవేలే
పల్లె పల్లె బాగుపడితే
దేశప్రగతి సులువేలే
చుటూన్న చీకటినీ
తిట్టుకుంటు కూర్చొకు
చిన్నదీపమైన పెట్టి
చిరువెలుగును అందించు
దేశమేమి చేసిందని
ప్రశ్నిస్తే సరిపోదు
దేశానికి నీ చేసిన
సేవలేవొ పరికించు
ఎవరో వస్తారనీ
ఎదురు చూస్తే సరిపోదు
చేయగల్గు మేలేదో
చేసి నీవు చూపించు
గంగ యమున గోదావరి
తుంగ కృష్ణ కావేరి
నదులూ నదాలు కలిసి
పులకించిన కేదారం
రత్నగర్భ భరతభూమి
రహిమించిన జన్మభూమి
శ్రమజీవుల స్వేదంతో
తడిసిన బంగారు భూమి

సకలావని మురిపించే సారధ్యం చేయాలి

-అనంతుడు

ఉపాధ్యాయ మిత్రులార
ఉద్యమ నిర్మాతలార
ఉదయించే భాస్కరులై
ఉద్యమాలు నడుపండి! ॥ ఉపా ॥
చెన్నుపాటి మైనేని
సింహాలై గర్జించిన
మనచరిత్ర, మన సంస్కృతి
మన లక్ష్యం మరువకండి ॥ఉపా ॥

విద్యాభారతి నేడు
వివస్త్రగా మారుతోంది
మేథావుల మెదడు తినే
మేతావులు పుడుతున్నాయ్ ॥ ఉపా ॥
హక్కులు అందలమెక్కుచు
బాధ్యతలు బాటపట్టె,
సిగ్గుపడుతు ఈ వ్యవస్థ
చిందులేయబోతున్నది ! ॥ ఉపా ॥
ఆచార్యుల కాభరణం
అధ్యయనం కావాలి !
అవినీతిని ఎండగట్టె
అధ్యాపన జరగాలి ॥ ఉపా ॥
పురోగామి సమాజం
పునీతమై వెలగాలని
నీవు నేను మనం జనం
నిఖిలజగతి చాటాలి
సకలావని మురిపించే
సారధ్యం చేయాలి ॥ ఉపా ॥

హైదరాబాద్ భవన నిధి

గత ప్రకటించినది	రూ. 11, 91, 506-00
శ్రీ జె. రాఘవరావు మొగల్తూరు, ప॥గో	558-00
శ్రీ కె. సువర్ణరాజు, మొగల్తూరు, ప॥గో	116-00
శ్రీ వి. కృష్ణయ్య, రంగాపురం మ.నగర్	200-00
శ్రీ పి. రాజమౌళి, కరీంనగర్ ద్వార	5,000-00
శ్రీమతి సి. కమలకుమారి, ఆదిలాబాద్ ద్వారా	300-00
శ్రీమతి మహహ్మద్ బేగం, హైదరాబాద్	500-00
శ్రీ ఎ. బసవపున్నయ్య, గుంటూరు	116-00
శ్రీ యల్. సుదర్శనాచారి, ఉప్పల్, రంగారెడ్డి	250-00
శ్రీ యం. హరిబాబు, పోచారం, రంగారెడ్డి	116-00
శ్రీ పి. యాదిరెడ్డి, చెంగిచర్ల,రంగారెడ్డి	116-00
కుమారి ఎ. లెనోరా, కాకినాడ, తూ॥గో.	1,000-00
శ్రీ యస్. బాబులాల్, పుత్తూరు, చిత్తూరు	116-00
జి. రామలింగరాజు, పాలకోడేరు, ప॥గో	500-00
శ్రీ వి.యస్.సి. బోసురాజు, విస్సాకోడేరు, ప॥గో	500-00
శ్రీ యు.వి. గోపాలరావు, కోరుకొల్లు, ప॥గో	500-00
శ్రీ యం. వెంకటేశ్వర్లు, కోరుకొల్లు, ప॥గో	500-00
శ్రీ జి. జానకిరామరాజు దంపతులు, దగ్గులూరు, ప॥గో	1000-00
శ్రీ కె. సూర్యనారాయణరాజు పాలకొడేరు, ప॥గో	1116-00
శ్రీ పి. రాజమౌళి,కుమారుని వివాహ సందర్భంగా కరీంనగర్	250-00
శ్రీ సి.హెచ్. రామారావు, ఖమ్మం.	116-00
శ్రీ కె. కిరణ్ శ్రీ, నేషనల్ అవార్డ్ సందర్భంగా నెల్లూరు.	1,016
శ్రీ పి. మరియదాసు, ఏలూరు, ప॥గో	200
మొత్తం	12,05,592-00

రోజూ **150** పైసల ఖర్చుతో
నేర్చుకోండి **150** రోజుల్లో ఇంగ్లీషు

కొత్త సంవత్సరం కానుక
ఒక డైరీ ఉచితం !

25 కోర్సు పుస్తకాలతో ఎప్పటిలా
6 గిఫ్ట్ పుస్తకాలు కూడా ఉచితం !



150 రోజులు **150** పైసలు



గిఫ్ట్ పుస్తకాల వివరాలు

1. కె.వి.ఆర్. ఇంగ్లీష్ డిక్షనరీ
   (ఆంగ్లపదం - తెలుగు ఉచ్చారణ - తెలుగు అర్థం)
2. వర్డ్ పవర్ (ఆంగ్ల పదాల అద్భుత శక్తి)
3. లెటర్ రైటింగ్ ప్రాక్టీస్
   (ఇంగ్లీషులో ఉత్తరాలు వ్రాసే పద్ధతి)
4. అబ్రివేషన్స్ డిక్షనరీ
   (సాంకేతిక పద నిఘంటువు)
5. వెర్బ్స్ డిక్షనరీ (క్రియలు - వాటి రూపాలు)
6. సినానిమ్స్ & యాంటోనిమ్స్ డిక్షనరీ
   (ఆంగ్లసమాన పదాలు & వ్యతిరేక పదాలు)

కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్సు వివరాలు

కె.వి.ఆర్. పోస్టల్ ఇంగ్లీష్ కోర్స్ మొత్తం **25** కోర్స్ పుస్తకాలు **+** కోర్సుకి ఉపయోగపడే **6** ఉచిత పుస్తకాలు రూ.**200/-**కే వి.పి.పి.లో పంపిస్తాం. అంటే **5** నెలలు ఈ కోర్సుకి మీరు **150** రోజులు రోజుకి **150** పైసల కంటే తక్కువ ఖర్చు ! కొత్త సంవత్సరం కానుకగా ఒక డైరీ కూడా ఉచితం !

ఈ సదవకాశాన్ని వెంటనే వినియోగించుకోండి ! ఈ కూపన్‌ని పూరించి ఈ రోజే పంపండి

K.V.R. INSTITUTE (Telugu Division)

P.B. NO. 1020, 77, Habibullah Road, T. Nagar, MADRAS - 600 017.

నాకు మొత్తం కోర్సు 25 పాఠ్య పుస్తకాలు 6 ఉచిత పుస్తకాలు (కె.వి.ఆర్. ఇంగ్లీష్ డిక్షనరీ, లెటర్ రైటింగ్ ప్రాక్టీసు, వర్డ్ పవర్, సినానిమ్స్ & యాంటోనిమ్స్ డిక్షనరీ, అబ్రివేషన్స్ డిక్షనరీ, వెర్బ్ డిక్షనరీ మరియు కొత్త సంవత్సర కానుక ఉచిత డైరీ) కలిపి నాకు రూ.200/- కే వి.పి.పి. ద్వారా పంపించండి. వెంటనే పోస్ట్‌మేన్‌కి డబ్బు చెల్లించి, పుస్తకాలు తీసుకుంటాను.

నా పేరు :..

నా అడ్రసు :..

....పిన్‌కోడ్: [| | | | |]

ఇక్కడ మా కోర్సు పుస్తకాలు మీరు స్వయంగా కూడా తీసుకోవచ్చు

క్రింది చిరునామాలలోని మా కాంటాక్ట్ వ్యక్తులకి మీరు పూర్తిచేసిన కూపన్ తో ఫీజు రూ. 200/- చెల్లించి కోర్సు పుస్తకాలు వెంటనే తీసుకోవచ్చు. మీ కూపన్, డబ్బు మాకు భద్రంగా చేరుతాయి. వెంటనే మీ చిరునామాని మా కంప్యూటర్‌లో భద్రపరచటం జరుగుతుంది. **హైదరాబాద్**: L.V.R. గుప్త, 102/2 RT, సంజీవరెడ్డి నగర్, హైదరాబాద్ - 38 ఫోన్: 274327. **విజయవాడ 11**: లింగేశ్వర్రావు, 23-22-60/2, హనుమాన్‌వీధి సత్యనారాయణపురం. **విశాఖపట్నం**: వి. కామాక్షిదేవి, 20-130-1, కొత్త అగ్రహారం విశాఖపట్నం-1. **ఏలూరు**: శ్రీసాయిసుధ ఎంటర్‌ప్రైజస్, 7A-B-10, కొత్తరోడ్డు, ఈస్టర్న్‌వీధి. **కాకినాడ**: బి.ఆర్.ఏజన్సీస్, 28-2-27, ఆజీమ్‌వీధి పెద్దమశీదు దగ్గర. **ఒంగోలు**: వరలక్ష్మి ఏజన్సీస్, 26-1-4(A) పప్పుబజారు. **నెల్లూరు**: లావణ్య ట్రేడింగ్ కంపెనీ, 5/67-68/1, పప్పులవారి వీధి. **చిత్తూరు**: సి. పద్మావతి, 3-418, పగడమాన్ వీధి, గ్రీమ్స్‌పేట, చిత్తూరు. **అనంతపురం**: S.A. రహీం & కో, 18-438, నీలం టాకీస్ వద్ద. **కడప**: విజయలక్ష్మి ఏజన్సీస్, 14-133, Y.V.వీధి. **కర్నూలు**: చైతన్య ఎంటర్‌ప్రైజస్, 49-1-M, M.S.నగర్. **గుంటూరు**: షణ్ముఖ ఎంటర్‌ప్రైజస్ 23-4-52, ఏలూరు రోడ్డు. **ఖమ్మం**: పవన సుధ ఎంటర్‌ప్రైజస్, రాఘవ మహల్ రోడ్డు. **నల్గొండ**: శ్రీరాఘవేంద్ర ఏజన్సీస్, 5-5-173, ఇందిరా రోడ్డు. **వరంగల్**: లక్ష్మి ఏజన్సీస్, 9-10-42, P.N.రోడ్డు. **కరీంనగర్**: శ్రీ సప్తగిరి ఏజన్సీస్ 4-3-12, జాఫ్రీ రోడ్డు. **ఆదిలాబాద్**: డి. ఖాదర్ భాషా, C/o. సిద్దయ్య, విద్యానగర్ కాలని. **చీరాల**: మల్లికా డిస్ట్రిబ్యూటర్స్, 20-12-12, సంతబజారు. **గూడూరు**: రత్నా ఏజన్సీస్, 8-8-23A, కుమ్మరి వీధి. **కావలి**: పద్మావతి ఏజన్సీస్ 13-19-1, టంగుటూరివారి వీధి. **తిరుపతి**: శ్రీభారతి ఏజన్సీస్ 7-5-143 A, కొంకవీధి. **మదనపల్లి**: కృష్ణా ఏజన్సీస్ 11-54, పటేల్ రోడ్డు. **గుంతకల్**: కాసెట్టి రామకృష్ణయ్య, గుత్తిరోడ్డు. **నంద్యాల**: రామా ఏజన్సీస్, 9 పాత మున్సిపల్ కాంప్లెక్స్. **నర్సరావుపేట**: విజయలక్ష్మి ఏజన్సీస్ 7-9-34, కాకుమాను వీధి. **మాచెర్ల**: శ్రీలక్ష్మి చెన్నకేశవ కిరాణాస్టోర్స్. **చిలకలూరిపేట**: ఓం సాయి ట్రేడర్స్, చిన్న రథం సెంటర్. **మిర్యాలగూడ**: అనిల్‌కుమార్ మార్కెటింగ్, సాగర్ రోడ్డు. **రాజమండ్రి**: కాళిదేవి హరిహరస్వామి ఏజన్సీస్, 28-11-14, జాంపేట, పిచ్చుక వీధి. **మంచిర్యాల**: సన్నీ ఏజన్సీస్, 5-30/B, మెయిన్‌రోడ్డు. **మచిలీపట్నం**: లక్ష్మీప్రసన్న ఏజన్సీస్, 20/275, కెన్నడీ వీధి.

మనము - మన ఆరోగ్యము

గ్రామాల్లో పారిశుధ్యం

- డా॥ వి. బ్రహ్మారెడ్డి

గ్రామాల్లో పారిశుధ్యం అమలు చేయటంలో ఎదురవుతున్న మొదటి సమస్య "ఆరు బయట మలవిసర్జన"

తరతరాల నుంచి మాకు యిలాగే అలవాటండీ అంటారు జనం. మరికొంతమందయితే యింకో అడుగు ముందుకు వేసి. "ఆరు బయట ప్రకృతి సౌందర్యం చూసుకుంటూ మలవిసర్జనకు కూర్చుంటే తప్ప తృప్తిగా ఉండదు. నాలుగు గోడల మధ్య, యింట్లో (అంటే లెట్రిన్లో) మలవిసర్జన చేసేదేంటి? ఛీ.ఛీ.. అంటారు.

మగవాళ్ళు సరే ఎలా ఊరేగినా సర్దుకోవచ్చు. ఈ ఆరుబయలు మలవిసర్జన అనేది స్త్రీలకు ఆదనపు సమస్యలు తెచ్చిపెడ్తుంది. ఊరికి దగ్గర్లోనే వెళ్ళగలరు. అటూ, యిటూ ఎవరయినా పోతూంటే మాటిమాటికి నిలబడాలి. వర్షాకాలం వస్తే మరీ యిబ్బంది. స్త్రీల మీద జరిగే అత్యాచారాల్లో నూటికి 30 వంతులు వాళ్ళలా బహిర్భూమికి పోయినపుడే జరుగుతున్నాయి.

బహిర్భూమికి వెళ్ళినపుడు తేళ్ళూ, పాములూ కరవవచ్చు.

కాళ్ళకు చెప్పుల్లేకుండా వెళ్తే, కొంకి పురుగుల లార్వాలు చర్మం గుండా శరీరం లోనికిపోయి రక్తహీనత జబ్బు రావచ్చు.

మలం మీద వాలిన ఈగలు వచ్చి ఆహార పదార్థాల మీద, నీటి మీదా వాలితే నేరుగా జబ్బులు సరఫరా చేస్తాయి. ఈ ఈగలకు డబ్బున్న వాళ్ళు, లేనివాళ్ళు, చదువుకున్న వాళ్ళు - చదువురాని వాళ్ళు, మంత్రులూ, బంట్రోతులూ యిలాంటి తేడాలు తెలియవు. అందరికీ ఒకేరకంగా రోగాలు పంచి పెడ్తాయి.

అన్నింటికీ మించి ఆరు బయలు మల విసర్జనతో ఉన్న సమస్య అసలైన సమస్య యిలా ఉంటుంది....

మలంతో రోగ జీవులుంటాయి.

వర్షం పడగానే ఆ రోగ జీవులు మలంతోపాటు నీటిలోనికి చేరిపోతాయి. ఆ నీళ్ళే వాగుల్లో, వంకల్లో, నదుల్లో, కాలువల్లోనికి చేర్తాయి. సరయిన రక్షణ లేకపోతే బావుల్లోకి, బోరుల్లోకి కూడా చేర్తాయి. చాలా గ్రామాల్లో ఈ నీళ్ళే త్రాగుతారు. రక్షిత మంచినీటి సరఫరా పథకాలున్న చోటుల్లో కూడా యిదే నీరు వాడాలి. ఆ రక్షిత పథకం సురక్షితంగా లేకపోతే అక్కడ కూడా రోగాలు వస్తాయి.

నీటి ద్వారా వచ్చే రోగాలివిగో.....

- కలరా, నీళ్ళ విరేచనాలు, బంక విరేచనాలు, అమీబియాసిస్, టైఫాయిడ్, పసిరికలు, పోలియో, పొట్టలో పురుగులు, వగైరాలు

ఒక్కో జబ్బుకు వైద్యం చేయాలంటే వందలూ, వేలు ఖర్చవుతుంది. ఆ రోగాలు రాకుండా చేసుకోవాలంటే ఏం చేయాలి?

ఎ) రక్షిత మంచినీటి సరఫరా : ఇది యిప్పుడిప్పుడే జనానికి అందదనుకోండి. అప్పుడేం చేయాలి. కుటుంబం స్థాయిలో వ్యక్తి స్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలి.

- మల విసర్జన తర్వాత, భోజనం చేసేముందూ సబ్బుతోగానీ, బూడిదతోగానీ చేతులు శుభ్రంగా కడుక్కోవాలి.

- అన్నం మీదా, మంచినీళ్ళ మీదా ఈగలు వాలకుండా మూతలు పెట్టుకోవాలి.

- గోళ్ళు పెంచరాదు. గోళ్ళలోమట్టి చేరకూడదు. అంటే చేరకుండా జాగ్రత్త పడాలి.

- చుట్టుప్రక్కల ఎవరికయినా వాంతులూ, విరేచనాల రోగాలుంటే త్రాగేనీటిని కాచి చల్లార్చుకోవాలి.

బి) లెట్రిన్‌లు వాడాలి : ప్రభుత్వం వారు ఉత్సాహం భరించలేక సామూహిక లెట్రిన్‌లు కట్టించారు. కట్టించబోయేముందు ఒక్కసారి జనాన్ని అడిగుంటే బావుండేది. ఈ సామూహిక లెట్రిన్‌లలో మొదటివాడు లెట్రిన్ లోపలా రెండవవాడు తలుపు దగ్గర, మూడవవాడు గేటు దగ్గరా మలవిసర్జన చేశారు. ఆ పైన లెట్రిన్‌ను జనం బహిష్కంచారు(?) పైగా ఆ లెట్రిన్‌లకు నీటి సౌకర్యం అస్సలు లేదు. చాలచోట్ల పందులు వచ్చి శుభ్రం చేసిపోవాలి. మొత్తం మీద సామూహిక లెట్రిన్‌లు జనానికి ఉపయోగపడలేదు.

వాటిస్థానంలో కుటుంబ లెట్రిన్‌లు (ఫ్యామిలీ లెట్రిన్, వ్యక్తిగత లెట్రిన్) రావాలి. ఎవరికి వారే తమ ఇంటిలోని వారికోసం లెట్రిన్ కట్టుకోమని ప్రోత్సహించాలి. ప్రభుత్వం కొంత సబ్సిడీ యిచ్చి జనాన్ని కదిలించాలి. ఈ కార్యక్రమానికి ముందు స్త్రీలు కదులుతారు. ఎక్కువ యిబ్బంది వారికే కాబట్టి. 800 రూపాయల నుంచి 10,000 రూపాయల దాకా వారివారి ఓపికను బట్టి లెట్రిన్ కట్టించుకోవచ్చు.

లెట్రిన్ ట్యాంకు నిండాక, అందులో పోగుబడిన మలం, మంచి ఎరువుగా మారి ఉంటుంది.పొలాలకు ఉపయోగించుకోవచ్చు.

ప్రశ్నలు - సమాధానాలు

ప్రశ్న : కొంతమంది కంట్లో రాళ్ళు తీస్తారు. చెవిలోంచి పురుగులు తీస్తారు ఎలా సాధ్యం. **- రంగనాధరావు, తణుకు**

జవాబు : కంటిలోనూ, చెవిలోనూ స్పర్శ, నొప్పికి సంబంధించిన నాడీ చివరలు చాలా దగ్గర దగ్గరగా ఉంటాయి. అందువలన చిన్న నలకపడినాచాలా పెద్ద వస్తువు పడినట్లు అనిపిస్తుంది. తీరా చూస్తే కంట్లోపడిన నలక అరమిల్లీ మీటరు కూడా ఉండదు. కంట్లో రాళ్ళు తీసే వాళ్ళు చూపించేంత రాళ్ళు కంట్లో ఉండవు. వాళ్ళు చూపించేంత పురుగులు చెవిలో ఉండవు. అవన్నీ "తీసేవాని" చేతిలోనే ఉంటాయి. చెవిలోంచి తీసినట్లు మనల్ని నమ్మిస్తాడన్నమాట. అలా తీయించడం ఆరోగ్యానికి కూడా మంచిదికాదు.

ప్రశ్న : మోకాలుకు చిన్నదెబ్బ తగిలి ఆరునెలలు అయ్యింది. అప్పుడు పెద్దగా యిబ్బంది కలగలేదు. ఈ మధ్య నడుస్తూన్నప్పుడు అకస్మాత్తుగా మోకాలు పట్టుతప్పి పడిపోతున్నాను. ఎందుకని?

- రామసుబ్బారెడ్డి, గూడూరు.

జవాబు : మోకాలులో తొడ ఎముకనూ, కాలి ఎముకను కలిపి బంధించేందుకు అస్థిబంధనాలుంటాయి. మొదలుదెబ్బ తగిలినపుడు వాటిలో ఒకటి కొంచెం చిరిగి ఉండవచ్చు, క్రమేపి అది పూర్తిగా తునిగిపోయుంటుంది. అందువలన కాలు పట్టుతప్పి పోతుంది. ఎముకల డాక్టరుకు చూపించితే అవసరమయితే ఆర్థ్రోస్కోపి అనే పరీక్ష చేసి కీలులోపల నష్టం ఏ మేరకు ఉందో నిర్ధారించుకుంటాడు. ఆ పైన ఆపరేషను చేసి సరిచేస్తాడు.

ప్రశ్న : కూర్చుని ఉంటే ప్రక్కలు గుచ్చుకున్నట్లు నొప్పి వస్తుంది. నడుస్తూన్నా, పని చేస్తున్నా రాదు. ఎందుకంటారు? **- సురేష్, గుణదల**

జవాబు : తక్కువ సమయంలో లావెక్కిన వారితో ఈ సమస్య ఎక్కువ. ఉర:పంజరం అంచున పొట్ట నుంచి వచ్చే కండరాలు అతుక్కుంటాయి. కూర్చునప్పుడు ఆ కండరాలు మడతపడతాయి గనుక అలా గుచ్చుకున్నట్లు నొప్పి వస్తుంది. నడిచిన పనిచేసినా కండరాలు మడత పడనందున ఆ సమస్యరాదు, కాబట్టి పనిచేయటం మంచిది కదా!

ప్రశ్నోత్తరాలు

నిర్వహణ : కె. జోజయ్య, సహ అధ్యక్షులు, యు.టి.యఫ్.

శ్రీ పి. నారాయణ, కాగజ్‌నగర్, అదిలాబాద్ జిల్లా.

ప్రశ్న : 10.8.83 నాటికి గ్రేడు-II పోస్టులో రు. 630/- వేతనం పొందుచున్న నేను గ్రేడు -I పండిట్‌గా అప్‌గ్రేడు చేయబడినాను. యఫ్.ఆర్.22బి ప్రకారము నా వేతనము పెరిగే అవకాశం వున్నదా?

జవాబు : యఫ్.ఆర్.22బి ప్రకారము వేతన స్థిరీకరణ చేయుటకు గ్రేడు -II గా పొందుచున్న వేతనమునకు ఒక నోషనల్ యింక్రిమెంటును కలిపి, ఆ మొత్తం ప్రాతిపదికగా గ్రేడు-I స్కేలు (700 - 1200)లో తదుపరి స్టేజీవద్ద వేతన నిర్ణయము చేయబడుతుంది. 10.8.83 నాటికి రు. 690/- కంటే తక్కువ మూలవేతనం పొందుచున్నవారికి యఫ్.ఆర్.22బి ని వర్తింపజేసినను పెరుగుదల వుండదు.

10.8.83వ తేదీ నాటికి 530 - 850 స్కేలు లేక 550 - 900 స్కేలులో రు. 690/-, 710/-, 750/-, 770/- మూలవేతనం పొందుచున్నవారికి మరియు 700 - 1200 స్కేలులో వేతనం పొందుచున్న వారందరికి యఫ్.ఆర్. 22బి వర్తింప చేయుటవలన ప్రయోజనము వుంటుంది.

శ్రీ ఆర్. సూర్యనారాయణ రాజు, లక్ష్మణేశ్వరం, ప॥గో॥

ప్రశ్న : నాకు 9.12.96న బి.యిడి.గా ప్రమోషన్ వచ్చినది. 3.4.98 నాటికి సె.గ్రే.గా 16 సం॥ల సర్వీసు పూర్తగును. యఫ్.ఆర్. 31(2) అనునది 16 సం॥ స్కేలు తీసుకొని ప్రమోషను పొందిన వారికే వరిస్తుందని అంటున్నారు. వివరణ యివ్వగలరు.

జవాబు : క్రింది పోస్టులో కొనసాగి వుంటే సమీప భవిష్యత్‌లో 8, 16 సం॥ల సర్వీసు పూర్తగుటకు ముందే యిటీవల బి.యిడి.గా ప్రమోషను పొందిన వారికి వేతన స్థిరీకరణ జరుగవలసిన విధానము గురించి గతసంచికలోని ప్రశ్నోత్తరాల శీర్షికలో వివరించడం జరిగినది. పరిశీలించండి. యఫ్.ఆర్. 22(ఎ)(i) ననుసరించి వేతన నిర్ణయము జరుగు ప్రతి సందర్భములోను యఫ్.ఆర్. 31(2)ను వర్తింపజేయవచ్చును. దానికి యితర షరతులేమిలేవు.

శ్రీ ఆర్.రాజారాం, మహదేవ్‌పూర్, కరీంనగర్ జిల్లా.

పశ్న : విద్యార్హతలను సంపాదించిన తేదీలను బట్టిగాక సీనియారిటి ననుసరించి కేటగిరి-III ఉపాధ్యాయులకు స్కూలు అసిస్టెంట్లుగా ప్రమోషన్ యిచ్చారు. సమంజసమేనా?

జవాబు : సమంజసమే. ఫీడర్ క్యాటగిరి (కేటగిరి-III)లోని సర్వీసు ప్రాతిపదికగానే ప్రమోషను యివ్వబడుతుంది. సంబంధిత విద్యార్హతలను వారు ఎప్పుడు సంపాదించారనే దానితో సంబంధంలేదు.

శ్రీ యస్.యస్.ఆర్. భార్గవ, ఎండగండి, ప॥గో॥.

ప్రశ్న : రు. 3200/-లు మూలవేతనము పొందుచున్న నేను కు.ని. ఆపరేషను చేయించుకొంటే నాకు ఏ రేటు చొప్పున ప్రోత్సాహక యింక్రిమెంటును యిస్తారు?

జవాబు : కు.ని. అపరేషన్ చేయించుకొనే నాటికి పొందుచున్న మూలవేతనము తదుపరి యింక్రిమెంటు రేటు ఎంతైతే ఆ రేటు చొప్పున ప్రోత్సాహక యింక్రిమెంటును మంజూరు చేస్తారు. జి.ఓ. 52 తేది : 23-1-84. (అధ్యాపకదర్శిని - 8, పేజీ - 89) నందలి పేరా - 2(బి)లో సదరు విషయము స్పష్టముగా పేర్కొనబడినది. పరిశీలించండి.

శ్రీ బి. శివనాగిరెడ్డి, తాడేపల్లి, గుంటూరుజిల్లా.

ప్రశ్న : 1-5-92 నుండి నాకు రు. 35/-ల చొప్పున కుటుంబ నియంత్రణ ప్రోత్సాహక యింక్రిమెంటు మంజూరు చేయబడినది. 1993 పి.ఆర్.సి. స్కేళ్ళలో సదరు యింక్రిమెంటు రేటు మారే అవకాశం వున్నదా?

జవాబు : అట్టి అవకాశం లేదు. పాత స్కేళ్ళలో 1-7-92 తదుపరి మంజూరు చేయబడిన కు.ని. యింక్రిమెంట్లు, అదనపు అర్హతల యింక్రిమెంట్లు మాత్రమే క్రొత్త స్కేళ్ళలోని యింక్రిమెంటు రేటు ప్రకారం సవరణ చేయబడతాయి.

శ్రీ పి. సాంబశివరావు, ఖమ్మంజిల్లా.

ప్రశ్న : వార్షిక యింక్రిమెంటు ఆర్థిక లాభమును నెల మొదటి తేదీ నుండి యిస్తూ, యింక్రిమెంటును నెల మధ్య నుండి మాత్రమే మా జిల్లా అంతటా మంజూరు చేస్తున్నారు. ఆ కారణంగా ఒక నెలలో రావలసిన యింక్రిమెంటను అదే నెలలో మంజూరు చేయుటకు వీలుగాదని చెప్తూ మరుసటి నెలలో మంజూరు చేస్తున్నారు. సమంజసమేనా?

జవాబు : సమంజసము కాదు. జి.ఓ. 133 ఆర్థిక, తేది : 13-5-74 (అధ్యాపక దర్శిని - 2, పేజీ - 10) ప్రకారము వార్షిక యింక్రిమెంటును నెల మొదటి తేదీ నుండే మంజూరు చేయాలి. యింక్రిమెంటును నెల మధ్యగల తేదీ నుండి మంజూరు చేసి, అర్థిక లాభంను నెల మొదటి తేదీ నుండి యివ్వాలనెడి వాదన స్వంత భాష్యమే తప్ప పై జి.ఓ.లో లేనిది. కనుక మీ జిల్లాశాఖ సహకారంతో అధికారులకు రిప్రజెంట్ చేసి యీ సమస్యను పరిష్కరించుకొనండి.

శ్రీ జి. చెంగల్రాయ, రామకుప్పం, చిత్తూరుజిల్లా.

ప్రశ్న : సె.గ్రే. ఉపాధ్యాయులు 16 సం॥ల స్కేలు తీసుకోవాలంటే యికపై బి.ఎ., బి.యిడి., అర్హత కలిగివుండవలసిందేనా? పి.ఎ.టి. సరిపోదా?

జవాబు : జి.ఓ. 166 విద్య, తేదీ : 9.3.84 ప్రకారము 14.7.83 తదుపరి నియమించబడిన కేటగిరి-III ఉపాధ్యాయులు 16 సం॥ల స్కేలు పొందాలంటే తప్పనిసరిగా తదుపరి ప్రమోషన్ పోస్టు అర్హతలను కలిగి వుండాలి. పి.ఎ.టి. సరిపోదు.

శ్రీ ఎ. శ్రీరాములు, పుల్లంపేట, కడపజిల్లా.

ప్రశ్న : 1.8.72 నుండి హైయ్యరు గ్రేడుగాను, 21.9.72 నుండి సె.గ్రే.గాను పనిచేస్తున్న నాకు 24 సం॥ల యింక్రిమెంటు మంజూరుకు హై.గ్రే. సర్వీసును కూడా లెక్కిస్తారా?

జవాబు : లెక్కిస్తారు. ప్రభుత్వ మెమో నెం. 958 - హెచ్ - 1/84-3 విద్య, తేది : 25-6-84 (అధ్యాపక దర్శిని - 9, పేజీ - 217) ప్రకారము ఒకే కేటగిరికి చెందిన వివిధ క్యాడర్ల సర్వీసంతయు ఆటోమేటిక్ అడ్వాన్సుమెంటు స్కీమునకు పరిగణనలోనికి తీసుకొనబడుతుంది.

ప్రశ్న : నా యింక్రిమెంటు సె.గ్రే నియామకము ప్రాతిపదికగా సెప్టెంబరుగా కొనసాగుచున్నది. సక్రమమేనా?

జవాబు : కాదు. జి.ఓ. 1028 విద్య, తేది : 9-9-81 (అధ్యాపక దర్శిని - 6, పేజి - 70) ననుసరించి సె.గ్రే. అర్హతలతో (హై.గ్రే.గా నియమించబడిన వారి సర్వీసు 12-12-66 నుండి సె.గ్రే.గా అప్‌గ్రేడ్ చేయబడాలి. కనుక మీ సర్వీసు కూడా 1.8.72 నుండి సె.గ్రే.గా అప్‌గ్రేడ్ చేయబడి యింక్రిమెంటు తేది ఆగష్టుగా మార్చబడాలి

శ్రీ సిహెచ్. మురళీకృష్ణ, వి.ఆర్.పురం, ఖమ్మంజిల్లా.

ప్రశ్న : 1995లో అప్రెంటిస్ టీచరుగా నియమించబడిన నాకు 2 సం॥ల తర్వాత రెగ్యులర్ స్కేలుతోపాటు రెండు యింక్రిమెంట్లు కూడా యిస్తారా?

జవాబు : అప్రెంటిస్ ఉపాధ్యాయుల నియామక నిబంధనలు యివ్వబడిన జి.ఓ. 221 విద్య, తేది : 16-7-94 (అధ్యాపక దర్శిని - 12, పేజి-318) నందలి నిబంధన 19లో - 2 సం॥ల అప్రెంటిస్ సర్వీసు పూర్తయిన అనంతరం రెగ్యులర్ స్కేలు యివ్వబడుతుందని మాత్రమే పేర్కొనబడినది. సదరు కాలమునకు యింక్రిమెంట్లు యిచ్చే విషయం ప్రస్తావించబడలేదు. రెగ్యులర్ టైం స్కేలుతో పాటు అప్రెంటిస్ కాలమునకు యింక్రిమెంట్లను ఉద్యమం ద్వారా సాధించుకోవలసి వున్నది.

శ్రీ రామకృష్ణ, ఆత్రేయపురం, తూ॥గో॥
శ్రీ సిహెచ్.వి. ప్రసాద్, భీమవరం, ప॥గో॥

ప్రశ్న : 1995 జూన్ నుండి సె.గ్రే. అప్రెంటిస్‌గా పనిచేస్తున్న నేను 1996 డి.యస్.సి. ద్వారా బి.యిడి.గా నియమించబడినాను. సె.గ్రే. అప్రెంటిస్‌గా నేను చేసిన 19 మాసముల సర్వీసును లెక్కించెదరా?

జవాబు : క్యాడరు మారినందున సె.గ్రే. అప్రెంటిస్‌గా మీరు చేసిన సర్వీసు బి.యిడి. అప్రెంటిస్‌నకు పరిగణనలోనికి తీసుకొనబడదు.

శ్రీ కె. శ్రీరాములు, భువనగిరి,నల్గొండజిల్లా

ప్రశ్న : 1996 డి.యస్.సి ద్వారా నియామకము పొందిన అప్రెంటిస్ ఉపాధ్యాయులు క్యాజువల్ సెలవులు, స్పెషల్ క్యాజువల్ సెలవులు ఎన్ని వాడుకొనవచ్చును?

జవాబు : జి.ఓ. 134 విద్య, తేది : 10-6-96 (ఐక్యఉపాధ్యాయ - జూలై 1996) ననుసరించి రెగ్యులర్ ఉపాధ్యాయులతో పాటు అప్రెంటిస్ ఉపాధ్యాయులు కూడా 15 క్యాజువల్ సెలవలు, 7 స్పెషల్ క్యాజువల్ సెలవలు, 5 ఆప్షనల్ హాలిడేస్ వాడుకొనవచ్చును. అయితే వారు తమ సర్వీసును బట్టి దామాషా పద్ధతిలో వాటిని వాడుకొనవలసి వుంటుంది.

ప్రశ్న : పై సౌకర్యం రు. 398/-ల వేతనంలో నియమించబడిన క్వాలిఫైడ్ టీచర్సుకు కూడా వర్తిస్తుందా?

జవాబు : జి.ఓ. 212 విద్య, తేది : 26-3-85 (అధ్యాపక దర్శిని - 9, పేజి - 24) ననుసరించి స్పెషల్ టీచర్సుగా నియమించబడిన క్వాలిఫైడ్ టీచర్సు కూడా సం॥నకు 15 రోజులు క్యాజువల్ సెలవులు వాడుకొనవచ్చును.

శ్రీ కృష్ణారెడ్డి, ఆదిలాబాద్

ప్రశ్న : సంపాదిత సెలవు. అర్థజీతపు సెలవులతో కలిపి క్యాజువల్ లీవులను వాడుకొనవచ్చునా? వాడుకొనవచ్చునని కొందరు వాదిస్తున్నారు.

జవాబు : అట్టి అవకాశము లేదు. ఆం॥ప్ర॥ సెలవు నిబంధనలు - 1933 క్రింద అనుమతించబడెడి సెలవు (సంపాదిత, అర్థజీత, జీతనష్టపు సెలవు)లను డ్యూటీ పిరియడుతో కలిపి మాత్రమే వాడుకొనవలసి వున్నది. క్యాజువల్ సెలవుతో కలిపి వాడుకొను అవకాశం లేదు. A.P. Fundamental Rules యొక్క Annexure - VII క్రింద యివ్వబడిన instruction -11 లో "Casual leave cannot ordinarily be taken in combination with any leave recognised by the Leave Rules, with joining time or with vacation". అని వున్న అంశమును పరిశీలించండి.

శ్రీ కె. సీతారామరాజు, పాలకోడేరు, ప॥గో॥

ప్రశ్న : ఒక ఉపాధ్యాయుడు సంక్రాంతి సెలవుల అనంతరం 16.1.97న క్యాజువల్ లీవు పెట్టినారు. మంజూరు చేయవచ్చునా?

జవాబు : మంజూరు చేయవచ్చును. టర్మినల్ హాలిడేస్‌ను కలిపి క్యాజువల్ లీవును వాడుకొను అవకాశంలేదు. ఇతర సెలవును కూడా ప్రిఫిక్సింగ్ / సఫిక్సింగ్ చేసుకొను అవకాశం లేదు. కాని మొన్నటి సంక్రాంతి సెలవులు టర్మినల్ హాలిడేస్ కావు. కేవలం సంక్రాంతి పండుగ సందర్భంగా యిచ్చినవి. కనుక 16-1-97నకు సి.యల్. మంజూరు చేయవచ్చును.

శ్రీ టి. హొన్నూరు సాహెబ్, గుంతకల్లు, అనంతపురం జిల్లా.

ప్రశ్న : ఇంకను 8 సం॥ సర్వీసుగల నేను మెడికల్ ఇన్‌వేలిడేషన్‌పై రిటైరయినచో బి.ఎ., బి.యిడి., అర్హతలుగల నా కుమారునికి టీచరు ఉద్యోగమిస్తారా? గుమస్తా ఉద్యోగమిస్తారా?

జవాబు : మెడికల్ యిన్‌వేలిడేషన్‌పై రిటైరైన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు ఉద్యోగమిచ్చే అధికారమును జిల్లా అధికారుల నుండి తొలగించి, అట్టి కేసులన్నిటిని ప్రభుత్వమునకు పంపవలసినదిగా యిటీవల ఆదేశములు యివ్వబడినవి. ప్రభుత్వము నుండి అట్టి కేసులు ఎప్పటికి పరిష్కారమునకు నోచుకుంటాయో చెప్పలేము. బి.ఎ., బి.యిడి. అర్హతలుగల మీ కుమారునికి సె.గ్రే. ఉపాధ్యాయుడుగా గాని, అంతకు లోపు ఉద్యోగముగాని పొందే అర్హత వున్నది.

QUICK PICKUP
YOUR

DATTA SAI'S
GREEN EARTH UNITS

రూ. 1500 పెట్టుబడితో రూ. 2,50,000 పొందే అవకాశం కాదనుకో గలరా?

రూ. 1,500 పెట్టుబడితో "దత్తసాయి ఆగ్రోఫార్మ్స్"లో
ఒక గ్రీన్ ఎర్త్ యూనిట్ 15 సం॥లకు లీజుకి తీసుకోండి.

ఒక్కొక్క గ్రీన్ యూనిట్ 16 టేకు మొక్కలు ఉంటాయి.
6వ ఏట- 5 చెట్లపై రూ. 4,000 లు,
12వ ఏట - 5 చెట్లపై రూ. 75,000 లు.
15వ ఏట మిగిలిన 6 చెట్లపై రూ. 1,80,000 పొందండి

DATTASAI AGROFARMS (P) LTD.,

LINGOJI GUDEM,
CHOUTAPPAL MANDALAM,
NALGONDA DT.,

దత్తసాయి ఆగ్రో ఫార్మ్ ప్రైవేట్ లిమిటెడ్, 1994 మార్చి 24వ తేదిన 1956 కంపెనీ ఆక్టు ప్రకారం రిజిష్టర్ కాబడినది. ఈ సంస్థ రిజిస్టర్డ్ ఆఫీసు హైద్రాబాద్. రిజిష్టర్డ్ నెం. 01/17248/93-94 దత్తసాయి ఆగ్రో ఫార్మ్స్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము నిరుపయోగముగా ఉన్న బంజరు భూములు కొనుగోలు చేసి వాటిని వ్యవసాయమునకు అనువైనభూములుగా మార్చి ఓనర్‌షిప్ పద్ధతిపైన, లీజు పద్ధతిపైన ఇన్‌వెస్టార్స్‌కి అందించడం కామన్ కల్టివేషన్ పద్ధతిపై వారికి అత్యధిక రాబడి వచ్చే విధంగా చేయడం మా ప్రధాన లక్ష్యం. ఈ పద్ధతి వలన వ్యవసాయ రంగానికి ప్రాధ్యానం ఇచ్చే మన దేశ ప్రగతికి మనవంతు కర్తవ్యం మనం నిర్వరిస్తూ మన పెట్టుబడిపై అధిక లాభాన్ని పొందే అవకాశం ఉంది. Land is Scarce Material భూమిపై పెట్టిన పెట్టుబడికి రిస్కు లేదు అనే సంగతి మన కందరికి తెలిసినదే.

మా సంస్థ లక్ష్యాన్ని సాధించడానికి ప్రధమ స్థావరంగా హైద్రాబాద్-విజయవాడ నేషనల్ హైవే నెం.9 మీద హైద్రాబాదుకు సమీప పట్టణమైన చౌటుప్పల్ పట్టణాన్ని ఎన్నిక చేసుకొన్నాం. ఈ పట్టణానికి సమీపంలో ఒక రెసిడెన్షియల్ ఏరియాని అభివృద్ధి చేసి, ఆ ప్రాజెక్టులో మన ఆఫీసు నెలకొల్పి సమీప గ్రామాలలో సాగుకు పనికి వచ్చే 1,000 ఎకరములు బంజరు భూమిని కొనుగోలు చేసి, వ్యవసాయమునకు అనువుగా మార్చి, అత్యంత 1 ఎ, 1/2 ఎ, 1/4 ఎకరం ఆగ్రోఫారమ్ ప్లాట్సుగా విభజించి, విక్రయించాలి అని మా నిర్ణయం, అందుచేత చౌటుప్పల్ పట్టణానికి 1.5 కి.మీ దూరంలో విజయవాడవైపు నేషనల్ హైవే ప్రక్కన మన కంపెనీ స్థలాన్ని సేకరించింది. హైద్రాబాద్ మన ముఖ్య పట్టణం. అంతేకాక మెగాసిటీగా అభివృద్ధి చెందుతున్నందువల్ల రానున్న 10 సం॥ల కాలంలో ఎంత అభివృద్ధి చెందే అవకాశము ఉందో మీకు తెలియని విషయం కాదు. దత్తసాయి ఆగ్రోఫార్మ్స్ సేకరించిన స్థలం హైద్రాబాద్ కోటికి 50 కి.మీ దూరంలోను, హయత్‌నగర్ తరువాత నేషనల్ హైవే 9 పై ముఖ్యమైన అభివృద్ధి చెందిన చౌటుప్పల్‌కి 1.5 కి మీ దూరంలోను ఉంది. చౌటుప్పల్ మండల కేంద్రం. అంతేగాక కాలేజీలు, హస్పటల్స్, బ్యాంకు, ఎల్.ఐ.సి. మొదలగు అన్ని ముఖ్యమైన ఆఫీసులు కలవు. అంతేకాక సుమారు 100 గ్రామాలకు అది కూడలి. ఇంకా చెప్పాలంటే దత్తసాయి ఆగ్రోఫార్మ్స్ సేకరించిన స్థలం దగ్గరలో భాస్కర్ ఆగ్రో కెమికల్స్ దివి రిసెర్చ్ లేబోరేటరీస్, వంశీ రబ్బర్స్, నవ్య స్పిన్నింగ్ మిల్స్, మారుతీ కొటెక్స్, కోనార్క్ స్టీల్స్ సంతోష్ పైప్స్ మొదలగు పరిశ్రమలు ఉన్నాయి. భవిష్యత్తులో ఇంకా ఎన్నో పరిశ్రమలు అభివృద్ధి చెందే అవకాశం ఉంది. అంతే కాక ప్రస్తుతం రెసిడెన్షియల్ ఏరియాగా అభివృద్ధి చెందుతున్న స్థలం. దత్తసాయి ఆగ్రోఫార్మ్స్ నేటికి 320 రెసిడెన్షియల్ ప్లాటులు ఒక్కొక్కటి 200 చ॥గ॥ ఉండే విధంగా అభివృద్ధి చేసినది. త్వరలో ఇంకో 400 ప్లాటులు అభివృద్ధి చేస్తోంది. ఈ ప్లాటును ఇళ్ళ స్థలములుగా అమ్మడమే కాక 20 సంవత్సరములపాటు వాటిని సంరక్షించే బాధత్య వహిస్తోంది. ఈ స్కీముకి ఎంతో ఆదరం లభించింది. ఈ స్థలాన్ని అభివృద్ధి చేస్తున్న రోజులలోనే చాలా మంచి ఇన్‌వేస్టార్స్ Outright Purchase/Monthly Instalments Schemeలలోను కొనుగోలు చేసారు.

ప్రస్తుత పథకం

అతి తక్కువ పెట్టుబడితో అధిక లాభాన్ని ఇచ్చేది కొన్ని రకాల చెట్ల పెంపకం. ఉదాహరణకి 4 రూపాయల ఖరీదయిన కొబ్బరి విత్తనం నాటితే 4 లేక 5 సం॥రాల తర్వాత నెలకి 200 రూ చొ॥న ఆదాయం ఇస్తుంది. అంటే ఏడాదికి 2,400 రూపాయల వంతున సుమారు 60 ఏళ్ళపాటు ఆదాయం ఇస్తుంది. మొత్తం ఆదాయం లెక్క వేసినట్లయితే 4 రూ విత్తనం + భూమి= కలసి 1,40,000 రూ. పైగా ఆదాయాన్నిస్తోంది ఈ విషయం మీ కందరికి తెల్సు. ఈ విషయం ఎవరు కాదన లేని నిజం.

టేకు చెట్లపై వచ్చే ఆదాయం గురించి కూడా మీరు వినే ఉంటారు. ఒకొక్క టేకు చెట్టు 20 సం॥రాలలో 60 వేల నుంచి 1 లక్ష రూపాయల దాక ఆదాయం తీసుకు రాగలదు. కాని ఈ చెట్లపై వచ్చే ఆదాయం పొందాలంటే సరియైన విత్తనం, సరియైన భూమిలో నాటాలి, తగినంత నీరు అందించాలి. చెట్లకు కావలసిన ఎరువులు, పెస్టిసైడ్స్ మొదలయిన మొయిటెనెన్స్ అవసరం. అవి అన్ని సరిగా ఉంటే లక్ష రూపాయిలు ఆదాయం వస్తుంది అనుకొన్న చోట కనీసం 50 వేల తక్కువ కాకుండా ఆదాయం పొందుతారు.

ఈ విషయం కూడా మీరు కాదనలేరు. మా ఈ మాటలలో నిజం ఉంది అనుకొంటే మీ కొక వినూత్న పథకాన్ని అందిస్తోంది. దత్తసాయి ఆగ్రోఫార్మ్స్.

గ్రీన్ ఎర్త్ యూనిట్స్ (లీజ్)

మీరు ఏడాదికి యూనిట్ కి రూ. 100 లీజు చొ॥న 15 సం॥రాలకి 1,500/- చెల్లించి మా పథకంలో ఒక యూనిట్ భూమిని లీజుకు తీసుకోండి. ఒక యూటిన్ అంటే 400 చ.అ. ఆ భూమిలో 16 టేకు మొక్కలు నాటబడతాయి. అంతే కాకుండా దానికి కావలసిన నీటి సదుపాయం కొరకుడ్రిప్ ఇరిగేషన్ అమర్చబడుతుంది. మొక్కలు 5అ × అ 5 ఎడంలో నాటుతారు. మీ యూనిట్ 20 అ. × 20 అ. కొలతలతో ఉంటుంది. ప్రతీ సంవత్సరం మెయిన్‌టెనెన్స్ ఖర్చులకు గాను మీరు రూ. 180 (నెలకి 15/-) ప్రతి సం॥ జూలై నెలలో చెల్లించండి. మీరు చేయవలసినది అంతే. 6 సం॥ తర్వాత మీరు ఒక 5 చెట్లను నరికి అమ్ముకోవచ్చు,. ధాని వలన మీకు సుమారు రూ. 4,000 పైగా ఆదాయం పొందుతారు. అప్పటికి మీ పెట్టుబడి లెక్కచూసుకొంటే 6 సం. లీజు 600/- రూపాయలు మరియు 6 సం॥ మెయిన్‌టెన్స్ రూ. 1,080/- మాత్రమే. 12 సం. తర్వాత మరో 5 చేట్లను నరికి అమ్ముకోవచ్చు. దాని వల్ల సుమారు మీరు రూ. 75,000 ఆదాయం పొందుతారు. ఆనాటికి మీ పెట్టుబడి ఇంకో రూ. 1,680/- మాత్రమే.

15 సం॥ తర్వాత మిగలిన 6 చెట్లు నరికి అమ్ముకోవచ్చు దాని వల్ల సుమారు చెట్టుకు రూ. 30,000/- చొ॥ వచ్చినా మీరు రూ. 1,80,000/- దాకా పొందుతారు. మీ పెట్టుబడి రూ. 840/- మాత్రమే. ఈ స్కీములో చేరటానికి మీరు లీజ్ మొత్తం చెల్లించవలసిన విధానం కూడా అతి సులువు.

రూ. 1,500/- లీజు మొత్తం ఒకేసారిగాని లేదా మొదటి రెండు నెలలు రూ. 500/- చొ॥ మూడవ నెల రూ. 600/- మొత్తం 1,600/- చెల్లించాలి. జూన్/జూలై నెలలో ప్లాంటేషన్ చేయబడుతుంది. మీ లీజు కాలం నాటి నుంచే అమలులోకి వస్తుంది. ప్రతి సంవత్సరం జనవరి నుండి మార్చి దాకా మెంబర్స్‌ని చేర్చుకొని వారికి జూన్/జూలై నెలల్లో భూమి అలాట్ చేయడం జరుగుతుంది. మీరు లింగోజీగూడెం లోని మా ప్రాజెక్ట్‌ను దర్శించినట్లయితే మా మాటలలోని నిజం మీకే అవగాహన అవుతుంది. మేము మీకొచ్చే ఆదాయాన్ని ఎంతో తగ్గించి ఈ క్రింది విధంగా లెక్కకట్టాము. దానిని బట్టి మీరు కూడా ఇంకా తగ్గించి లెక్క కట్టుకొన్నఈ యూనిట్స్ ఎంత లాభదాయకమో మీరే గ్రహించగలరు.

Yield

Years	Hight (in. Ft.)	Diameter DBH (in inch)	CFT Useful
6	45	6 inches	4
12	60	12 inches	15
15	60	15 inches	30

DATTASAI AGRO FARMS (P) LTD.

LINGOJI GUDEM, CHOUTAPPAL MANDAL, NALGONDA DT.

GREEN EARTH UNITS (LEASE) MEMBERSHIP FORM

I/We hereby apply to you for alloting to me/us......................Dattasai Agro Farm's Green East Units (Lease) as stated below. The amount payable on application is remitted herewith. I/We undertake that I/we sign all such documents and do all such other Acts as may be necessary on my/our part to enable me/us tobe registered as a member of Dattasai Agro Farm's Green Earth Units (lease) Scheme

Cheque/ D.D. No.....................................Drawn on ....

Branch .... Amount..

Mr/Mrs/Miss/Master..

(Name in Full)

Fathers/Husband's Name ....

Age. ....

Address..

....

....

Name of Guardian (in case of Minor) ....

JOINT PURCHASER

Name : ....

Father /Husband's Name ....

Age : ....

Address..

....

....

NOMINEE:

Name ....Age ....

Relationship with Applicant...

Address..

WARNING : నగదు చెల్లించవద్దు, చెక్కు లేదా డి.డి. ద్వారా దత్తసాయి అగ్రోఫార్మ్సు ప్రైవేట్ పేర చౌటుప్పల్‌లో గాని హైదరాబాద్ లోగాని చెల్లే విధంగా పంపండి. చెక్కు లేక డి.డి. వెనుక భాగంలో మీ అప్లికేషన్ నెం. వేయవలెను. (బయటి ప్రాంతాల చెక్కులు అనుమతించబడవు.)

PRICE :

Year	Expected Price	Price Considered (for CFT)	Price per Tree
6	1500	200	800
12	2500	1000	15000
15	2500	1000	30000

టేకు ఈ రోజు లెక్క తీసుకొన్నఈ ధరలకు లభ్యం అవుతుందో లేదో మీరే తెల్సుకొండి.

Year	Your Investment	Expected Return	
1 to 6	Rs. 1,680	Rs. 4,000	(5 x 800)
7 to 12	Rs. 1,680	Rs. 75,000	(5 x 15,000)
13 to 15	Rs. 840	Rs. 1,80,000	(6 x.30,000)

TERMS & CONDITIONS

1. Each applciation shall be for a minimum of one Unit or in multiples there of and the lease amount of each unit is Rs. 1,500/-.
2. The applicant shall make Rs. 1,500 payment at a time or 1st and 2nd months Rs. 500/- each and 3rd month Rs. 600/-
3. On receipt of the full money, the company within 60 days there of will issue a membership card and the applicant will be treated as a member of Dattasai Agrofarm's Green earth Unit Lease Scheme for 15 years.
4. The rights of the members shall commnece from the date mentioned in the membering card which will be from July. (The period of Plantation)
5. The member shall be alloted an area of land measuring 400 Sq. Ft. on a 15 year lease agreement, where 16 Teak wood Trees willbe grown.
6. The maintainance charges of Rs. 180/- per unit per year shall be paid every year in the month of July in advance.
7. At the end of 15th year, the lease agreement entered into with the member will stand terminated. At no point of time can the member claim any right/title over the aforesaid lands.
8. With in three months on expiry of 6 years, 12 years and 15 years the company shall have the trees cut at an appropriate height from the ground and deliver the same to him the plantation site with his costs. The roots, stumps and left overs shall remain the property of the company.
9. If the member desires, the company will arrange to sell the trees and send the net proceeds to the member with in 30 days of relisation.
10. The member shall not interfere at any point of time with planatation control or management of trees; or any part of the scheme throught the tenure of the scheme.
11. In case of death of the member, the nominee shall be treated as original member.
12. The legal Jurisdiction on all matters pertaing to this scheme will be at Nalgonda Dt.,



మా ప్రాజెక్టు స్థలం లింగోజి గూడెం విలేజ్, చౌటుప్పల మండలంకి చెందిన 297-298-299 మరియు 295 సర్వే నెంబర్లలో ఉన్నది.

Date : Signature :

ఈ స్కీము మీకందించే వారు

దత్తసాయి ఆగ్రోఫార్మ్స్ (ప్రై) లిమిటెడ్

REGD. OFFICE :
Flat No. 11, Jaya Constructions
Dwaraka Nagar, Hyderabad - 35

PROJECT OFFICE :

NH: 9, Lingojigudem, (Village)
Chowtuppal Mandal, NALGONDA Dt. A.P.

PROJECT MANAGERS :

INVESTORS SERVICE CLUB LTD.,
(Flat No. 11, Jaya Constructions
Dwaraka Nagar, Hyderabad-35.

బోధనాభ్యసన రంగంలో ప్రశ్నల పాత్ర

- ఎం. శ్రీనివాసరావు, ఎం.ఎ., ఎం.యి.డి., పల్లెపాడు.

ప్రశ్న అంటే ఏమిటి ?

ఒక విషయాన్ని గూర్చి ఇతరులను అడిగే దానిని ప్రశ్న అనవచ్చు. బోధనాభ్యాసన ప్రక్రియలో "ప్రశ్నలడగడం" అనే ఎత్తుగడ ప్రముఖపాత్ర వహిస్తున్నది. ఎవరైతే చక్కటి ప్రశ్నలు అడగగలరో, వారే చక్కటి బోధన చేయగలరనే నానుడి వుంది. చక్కటి ప్రశ్నలడగ గల్గడం కూడా ఒక నేర్పే. బోధనాభ్యసన రంగంలో ప్రశ్నలు ప్రధాన భూమికను వహించి, అర్థవంతమైన భావనావగాహనకు తోడ్పడుతున్నాయి. తరగతి గదిలో ఒక ఉపాధ్యాయుని ప్రతిభ, అతడడిగే ప్రశ్నలపై ఆధారపడి వుంటుంది. బోధనాభ్యసన రంగాన్ని విజయవంతం చేయడానికి ఉపాధ్యాయుడు ఉపయోగించే ప్రముఖ సాధనం 'ప్రశ్న'.

తెలియని విషయాలను తెలుసకోవడానికి తెల్సిన విషయాలలో కల్గిన అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి, ఇతరుల జ్ఞానాన్ని పరీక్షించడానికి ప్రశ్నలు దోహదపడతాయి. ఏమిటి? ఎందుకు? ఏది? ఎప్పుడు? ఎట్లు? ఎక్కడ? ఎవరు? అనే పదాలతో మొదలయ్యే ప్రశ్నలు మానవుని విద్యా విజ్ఞానార్జనలో సోపానాల వంటివి.

ప్రశ్నలు వేయడం ఎందుకు ?

1. విద్యార్థుల పూర్వజ్ఞానాన్ని పరీక్షించుటకు
2. విషయాలను గుర్తు తెచ్చుకోవడానికి
3. కొన్ని విషయాలను గుర్తించడానికి
4. సమాచారాన్ని రాబట్టడానికి
5. విద్యార్థులను మానసికంగా, చైతన్యవంతులుగా ఉంచడానికి
6. కారణాలను విశ్లేషించడానికి
7. విద్యార్థులలో ప్రేరణ కల్గించడానికి
8. విద్యార్థులలోని సృజనాత్మకతను బయటపెట్టడానికి
9. విద్యార్థులలో ఉత్సాహాన్ని పెంచడానికి
10. పాఠ్యాంశాన్ని విద్యార్థులు వింటున్నారా? లేదా! గమనించడానికి
11. నూతన అనుభవాలను, గత అనుభవాలతో సంధానం చేయడానికి
12. పాఠ్యాంశ భావాలను గుర్తింప చేయడానికి
13. విద్యార్థుల సహకారాన్ని పొందడానికి
14. విద్యార్థులలోని బలహీనతలను గుర్తించడానికి
15. విద్యార్థులలోని వ్యక్తిగత తేడాలు గుర్తించడానికి
16. పోటీ భావాన్ని పెంపొందించడానికి
17. విద్యార్థుల వైఖరులు, విలువలు తెల్సుకోవడానికి
18. విద్యార్థులలో భాషణ నైపుణ్యం పెంపొందించడానికి
19. విద్యార్థులను ఆలోచింపచేయడానికి
20. విద్యార్థులలో జ్ఞానతృష్ణ కల్గించడానికి

ప్రశ్నలు అడగడంలో పాటించవలసిన మెలకువలు

1. మొదట తరగతినంతటిని ఉద్దేశించి ప్రశ్న అడగండి. తరగతినంతా ఆలోచించేట్లు చేయండి.
2. "ఫలానా విద్యార్థి మాత్రమే జవాబు చెప్పాలి" అని సూచించవద్దు. అపుడు ఇతరులు ఆ ప్రశ్నను గూర్చి ఆలోచించక పోయే ప్రమాదముంది.
3. అందరికి ఆలోచించడానికి అవకాశం యిచ్చిన తర్వాత, ఎవరినైనా ప్రశ్నించండి.
4. కూర్చొన్న వరుసక్రమంలో విద్యార్థులను ప్రశ్నలు అడగవద్దు. ఏవరుసలో, ఎవరినైనా ప్రశ్నించండి
5. ముందు వరుసలో వారిని ఎక్కువ ప్రశ్నలడగడం, వెనుకవరుసలో వారిని తక్కువ ప్రశ్నలు వేయడం మానండి.
6. ప్రశ్నలు అర్థవంతంగా, విశదంగా, సరళంగా, వ్యవహారిక భాషలో అడగండి.
7. ప్రశ్న స్వభావాన్ని బట్టి జవాబు చెప్పడానికి వ్యవధి ఇవ్వండి.
8. జవాబు చెప్పడంలో విద్యార్థి అశక్తతను గుర్తించిన వెంటనే. అతనికి జవాబు చెప్పడానికి కొంత ఆధారం (క్లూ) కల్పించండి. అప్పటికీ చెప్పలేకుంటే మరొక విద్యార్థికి అవకాశం ఇవ్వండి.
9. కాలాన్ని వ్యర్థం చేయకుండా ప్రశ్నలు వెంట వెంటనే అడగాలి. కాలం విలువను గుర్తించండి.
10. విద్యార్థులను ఆకర్షించేలా నవ్వుతూ ప్రశ్నలడగండి.

అడిగే ప్రశ్నలెలా ఉండాలి?

1. ప్రశ్నలడిగే భాష సరళంగా వుండాలి.
2. మరీ కష్టమైనవి, మరింత సులభమైనవి అడగరాదు .
3. చాంతాడంత దీర్ఘమైన ప్రశ్నలడగరాదు.
4. ప్రశ్నలు చిన్నవిగా, వివరంగా ఉండాలి.
5. విద్యార్థుల మానసిక స్థాయికి, తరగతి స్థాయికి అనుగుణంగా ప్రశ్నలుండాలి.
6. పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలడగడం మంచిది.
7. అడిగిన ప్రశ్నలే మార్చి మార్చి అడగొద్దు.
8. ప్రశ్నలు విభిన్న రూపాల్లో వుండేట్లు చూడాలి.
9. ప్రశ్నలు ఆసక్తి కల్గించేవిగా, ఆలోచించేవిగా ఉండాలి. సందిగ్ధం కల్గించేవిగా వుండరాదు.
10. "అవును-కాదు" రకపు ప్రశ్నలు అడగకుండా వుండడం మంచిది.

విద్యార్థులలో ప్రశ్నలడిగే నైపుణ్యం ఎలా పెంపొందించాలి ?

విద్యార్థులలో పరిశీలనాశక్తిని, పరిశోధనాశక్తిని పెంపొందించడానికి, నూతన విషయాలు కనిపెట్టడానికి తార్కికశక్తిని పెంపొందించడానికి ప్రశ్నలు ఉపకరిస్తాయి. తరగతి గదిలో విద్యార్థులు నిర్భయంగా తెలియని విషయాలను ప్రశ్నించి, ఉపాధ్యాయుని ద్వారా తెల్సుకొనే అవకాశం కల్గించాలి. ప్రశ్నలకు జవాబులు స్వంతంగా చెప్పే ధోరణిని పిల్లలలో పెంపొందించాలి. పాఠ్యపుస్తకములో పాఠము చివర యివ్వబడిన ప్రశ్నలకు పాఠ్యపుస్తకములోనే జవాబులు గుర్తుపెట్టించి, పిల్లలచే బట్టీ పట్టించే విధానాన్ని ఉపాధ్యాయులు మానుకోవాలి. పాఠ్యాంశాన్ని బాగా అవగాహన చేసుకొన్న తర్వాత ఎట్టి ప్రశ్నలడిగినా ఖచ్చితమైన జవాబులు రాబట్టగలం. అందుకు ఉపాధ్యాయులు దోహదం చేయాలి. ప్రశ్నలనిధిని తయారుచేసుకొంటే ఉపాధ్యాయునికి అన్నివేళలా అది స్నేహితునివలె ఉపకరిస్తుంది. విద్యార్థులలో ప్రశ్నలడిగే నైపుణ్యం పెంపొందించడానికి ఈ క్రిందికృత్యాలు తోడ్పడతాయి.

పాఠ్యాంశ బోధన తర్వాత పాఠాన్ని విద్యార్థులు బాగా అవగాహన చేసుకొన్నారనే భావన కల్గిన పిదప, విద్యార్థులను రెండు జట్లుగా విభజించి ఒక జట్టువారు మరొకజట్టువారిని ప్రశ్నలడిగేటట్లు చేయడం

'క్విజ్' ప్రోగ్రాం నిర్వహణలో విద్యార్థులకే ప్రముఖపాత్ర కల్పించి వారే ప్రశ్నలు తయారుచేసి, అడిగేట్లు చేయడం.

పరిచిత, అపరిచిత సన్నివేశాలలో ప్రశ్నల ద్వారా విషయాన్ని రాబట్టే విధంగా చేయాలి.

విజ్ఞాన వీధి

శ్రీనివాస రామానుజన్ (1887 - 1920)

- జి. వేంకటరాములు, బిజ్వారం.

(గణితం అనేది నిరంతరం మానవుడు ఆలోచించే ఆలోచన ఫలితము. గణిత శాస్త్రం వాస్తవిక వస్తువులకు అద్భుతంగా అన్వయింపవచ్చును - ఐయిన్‌స్టీన్)

తరగతి గదిలో సమర్థవంతంగా బోధించాలంటే ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకాలలోని విషయాంశాలేగాక దినదినము వెలుగులోకి వస్తున్న సమకాలీన విషయపరిజ్ఞానము సంపూర్ణంగా కలిగి యుండాలి. అప్పుడే విద్యార్థిలో ఆవిర్భవించు ప్రశ్నల పరంపరలకు తట్టుకొని, వారి హృదయాలను చూరగొని మరియు విశిష్ట స్థానమలంకరించగలడు. ఇప్పటికి నూరు సంపత్సరాలకు పూర్వపు విద్యార్ధి తరగతి గదిలో వేసిన ప్రశ్నకు ఉపాధ్యాయుడు నివ్వెరపోవలసివచ్చిన సంగతి మన అందరికి విదితమే. గణితంలో అమోఘమైన తెలివితేటల్ని ప్రదర్శించిన ఒక అరుదైన మేధావిగా శ్రీనివాస రామానుజన్ స్థానం ఎప్పటికి విశిష్టంగానే ఉంటుంది. వీరి శతజయంతి ఉత్సవాలు 1987 డిసెంబరు 22న దేశ వ్యాప్తంగా ఘనంగా జరిగాయంటే వారికి ప్రపంచ వ్యాప్తంగా ఎంత ప్రాచుర్యం ఉందో మన అందరికి తెలిసివస్తుంది.

బాలమేధావిగా శ్రీనివాసరామానుజన్

ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు విద్యార్థులకు భాగహారం గూర్చి బోధిస్తూ వారిలో ఆసక్తి రేకెత్తించడానికై "ముగ్గురు విద్యార్థులకు మూడు అరటిపళ్ళను పంచితే ఒక్కొక్కరికి ఎన్ని పండ్లు వస్తాయి? అని ప్రశ్నించాడట! ఒక్కొక్కరికి ఒక్కటే వస్తుందని జవాబు చెప్పారు విద్యార్థులు. అయితే వెంటనే రామానుజన్ మరోప్రశ్న వేసి ఉపాధ్యాయుని ఆశ్చర్యపరిచారు. ముగ్గురు పిల్లలున్నారు. మూడు అరటిపళ్ళు ఉన్నాయి. ఒక్కొక్కరికి ఒక్కొక్క అరటిపండు ఇవ్వలేదు. అయినప్పటికీ వారికందరికీ ఒక్కో అరటిపండు వస్తుందా? అనేది ఆ ప్రశ్న. ఈ ప్రశ్న అర్థం కాక ఉపాధ్యాయుడు కాసేపు తడబడ్డాడు. చివరికి అర్థం చేసుకున్నాడు. అంతచురుకుగా అడిగేవాడు శ్రీనివాసరామానుజన్. సున్నతో సున్నను భాగిస్తే ఒకటి వస్తుందా అనే ప్రశ్న అని తెలుసుకున్నాడు. అంత చురుకుగా అడిగేవాడు రామానుజన్.

శ్రీనివాస రామానుజన్ ఒక్క గణితశాస్త్రవేత్తగానే కాదు మనం గుర్తుంచుకోవాల్సింది. మానవమేధ ఏమిచేయగలదో అన్నదానికి ఉదాహరణ - అని రిచార్డ్ అస్కాయ్ పేర్కొంటారు.

బాల్యం - విద్యాభ్యాసం : శ్రీనివాస రామానుజన్ 1887 డిసెంబర్ 22న దాదాపు నూటపది సంవత్సరాల క్రితం తమిళనాడులోని (చెన్నై) ఉత్తర ఆర్కాడ్ జిల్లాలో ఈ రోడ్ గ్రామంలో శ్రీనివాసఅయ్యంగార్, కోమలమ్మళ్ పేద కుటుంబంలో జన్మించారు. కొంతవరకు వీధిబడిలో చదివి కుంభకోణ పట్టణంలోని ఉన్నతపాఠశాల నుండి 1903లో మెట్రిక్యులేషన్ పాసయ్యాడు. రామానుజం జీవించింది కేవలం 32 సంవత్సరాలైనా అతను సాధించిన గణిత విజయాలు ఎన్నో! మూడునోటు పుస్తకాలు తప్పిపోయిన నోటుపుస్తకంతో కలసి రామానుజం 4000 ఫార్ములాలు సూత్రీకరించారు. కొన్ని ఫార్ములాలకు ఋజువులు అవసరం లేదని రామానుజం భావించిన వాటిని నిరూపించడానికి ఎంతోమంది గణితశాస్త్రవేత్తలు ఎన్నో సంవత్సరాలు శ్రమించారు. తండ్రి బట్టల దుకాణంలో అకౌంట్స్ క్లర్కు (గుమస్తా) అందుకని మాతామహుల ఇంట్లో అంటే ఈరోడులో రామానుజం పెరిగారు. అయితే రామానుజం ఈఅద్భుతమైన మేధకు తల్లివంశంలో కానీ, తండ్రి వంశంలో గానీ అటువంటి మేధగలవారు వున్నట్టు తేలలేదు. పది సంవత్సరాల వయసులో తంజావూరు జిల్లాలో 5వ తరగతిలో ప్రథముడుగా నెగ్గారు. రామానుజన్‌కి గణితమే సర్వస్వంగా ఉండేది. 13 ఏళ్ళ వయస్సులోనే ట్రిగ్నామెట్రీ (త్రికోణమితి) సమస్యలను పరిష్కరించాడు. 15 లేదా 16 సంవత్సరాలప్పుడే జార్జ్‌స్కూబ్ సిడ్జ్ (జార్క్‌స్కూల్‌పిడ్జ్‌కార్) రూపొందించిన "కార్పసినాప్సిస్ ఆఫ్ ఎలిమెంటరీ రిజల్ట్సు ఇన్‌ప్యూర్ అండ్ అప్లయిడ్ మేథమెటిక్స్" లోని 6000 గణితసిద్ధాంతాలు, బీజగణితము, త్రికోణమితి, కలనము, విశ్లేషణాత్మక జ్యామితికి సంబంధించిన వాటిని తులనాత్మకంగా పరిశీలించాడు. ప్రతి సిద్ధాంతానికి ఉపపత్తులను కల్పించడమే కాక కొన్ని క్రొత్త సిద్ధాంతాలను రూపొందించాడు. కేవలము గణితశాస్త్రమునందే ఆసక్తి కలిగియుండి, మిగిలిన సబ్జెక్టులను నిర్లక్ష్యము చేయడం వలన ఎఫ్.ఏ. పరీక్ష తప్పాడు. ఇది మంచేనని చెప్పాలి. లేదంటే అనవసరంగా అవసరంలేని ఎన్నో పుస్తకాలు చదవాల్సివుండేది. తప్పడం వల్ల కేవలం గణితం అభ్యసించి, శోధించి "గణితశాస్త్రవేత్త" అయ్యాడు. 1903లో మద్రాస్ విశ్వవిద్యాలయంలో స్కాలర్‌షిప్ వచ్చింది కాని పరీక్ష తప్పడం వలన ఉపకారవేతనం ఆగిపోవడంతో చదువుకు అంతరాయము కల్గినది. లెక్కలవల్ల పిచ్చిపడుతుందేమోనని రామానుజన్ తండ్రి భయపడి ఆయనకు పెళ్ళి 1909లో చేశాడు. దానితో రామానుజన్ భార్య పోషణార్థమై వ్రాసుకోవడానికి కాగితముల ఖర్చుకై 1911లో 25 రూపాయల జీతానికి మదరాసు పోర్టుట్రస్ట్‌లో చిన్న ఉద్యోగంలో చేరారు. ఉద్యోగానంతరం మిగిలిన సమయమంతా రామానుజన్ గణిత శాస్త్రాధ్యయనంతో గడిపేవాడు. ఫలితంగా ఎన్నో క్రొత్త సిద్ధాంతాలను ప్రతిపాదించగలిగాడు. 1911లో మొదటిసారిగా రామానుజన్ పరిశోధనావ్యాసం "ఇండియన్ మేథమెటికల్ సొసైటీ జర్నల్"లో ప్రచురితం అయింది. మొదటి వ్యాసం బెర్నూలి అంకెలధర్మాల గురించి. 1912లో మరిన్ని ప్రచురింపబడ్డాయి. అతని అద్భుత మేధాసంపత్తి మెల్లమెల్లగా గుర్తింపు లభించింది. గణితాభిమానులైన ఉపాధ్యాయుల, విద్యావంతుల కృషివల్ల ఏ పట్టాలు లేకున్నను మద్రాసు విశ్వవిద్యాలయం వారు నెలకు 75 రూపాయల ఉపకారవేతనము మంజూరు చేయడంతో పూర్తికాలం గణితశాస్త్రాధ్యయనం కొనసాగించాడు.

గణిత శాస్త్రంలో రామానుజన్ పరిశోధన ఫలితాలు : రామానుజన్ జీవిత చరిత్ర వ్రాసిన శేషు అయ్యర్ మరికొంతమంది మిత్రుల ప్రోద్బలంతో కేంబ్రిడ్జిట్రినిటి కళాశాలలోని ప్రొఫెసర్ జి.హెచ్.హార్డికి ఉత్తరం రాశాడు. మొదటిఉత్తరంతో పాటు రామానుజన్ అనంతపరంపరలు, శృంఖలత భిన్నాలు, ప్రధాన సంఖ్యలు మొదలగు విషయములకు సంబంధించి అనేక వందల పేజీలు వ్రాశాడు. కాని క్రీ.శ. 1913లో తాను సాధించిన 120 సిద్ధాంతాలను పొందుపరచి కేంబ్రిడ్జికి చెందిన గణితశాస్త్రజ్ఞుడైన జి.హెచ్.హార్డికి పంపారు. రామానుజన్ ప్రతిభను గుర్తించిన హార్డి, అతని అనుచరులు ఇంగ్లాండునకు రమ్మని ఆహ్వానించారు. 1914లో ఏప్రిల్ 17 తేదీన రామానుజన్ కేంబ్రిడ్జికి చేరారు. హార్డీవద్ద శిష్యుడుగా ఉంటూ, ఆయనతో కలిసి అనేక పరిశోధనల్లో పాల్గొన్నాడు. ఈయన వ్యాసాలు ఇంగ్లీషు యూరోపియన్ పత్రికలలో ప్రచురింపబడినవి. కేంబ్రిడ్జి ఫిలసాఫికల్ సొసైటీ, లండన్ మేథమెటికల్ సొసైటీ, రాయల్ సొసైటీలు ఎన్నో పత్రాలను ప్రచురించాయి. వీరి ప్రతిభను గుర్తించి కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం 1916లో బి.ఏ. పట్టా ప్రదానం చేసింది. రామానుజన్

ప్రజ్ఞాపాటవములు అసాధరణమైనవి. వీరు రిమేన్‌సిరీస్, ఎలిప్టికల్ ఇంటెగ్రల్స్, హైపర్ జామెట్రిక్ సిరీస్, డేటాఫంక్షన్ యొక్క ఈక్వేషన్లు, డైవెర్జెన్స్ సిరీస మెదలగు వాటిపై సిద్ధాంత వ్యాసాలు ప్రచురించారు. మొదట్లో చర్చించిన P(n) సమీకరణానికి సంబంధించి రామానుజం, హార్డీలు మొట్టమొదటిసారిగా కాంప్లెక్స్‌అనాలిసిస్ నుపయోగించి దాన్ని అధ్యయనం చేయడం జరిగింది. దానితో 150 సంవత్సరాల నుండి సాగుతున్న శోధనకు పరిష్కారం లభ్యమైంది. కీర్తి నాలుగు దిశల ప్రాకింది. 1918లో రాయల్‌సొసైటీ సంస్థ సభ్యులయ్యారు. అక్టోబరులో ట్రినిటికాలేజి సభ్యులయ్యారు.

విశ్వవిఖ్యాతి గాంచిన మేధాసంపన్నుడికి - క్షయవ్యాధి : రామానుజన్‌కు ఆచార సాంప్రదాయాల వలయములో ఇమడటంలో మక్కువ. ఇంగ్లాండ్‌లో విపరీతమైన చలి. కేంబ్రిడ్జిలో ఆహారపు టలవాట్లు ఆయనకు ప్రతికూలతలను సృష్టించాయి. స్వయంగా వంటచేసుకొని అధ్యయనం కొనసాగించాడు. క్రమపద్ధతి లేకుండా, నిద్రాహారాల నియమాలు పాటించక నిరంతర కృషి చేసిన మేధాసంపన్నుడు పరిశోధనలు చేస్తున్న కాలంలోనే చాలా సిద్ధాంతాలు ఆవిష్కరించగలిగారు. అయితే మరింత మంచి వాతావరణం గృహవాతావరణం రామానుజన్‌కి మరింత జీవం పొయగలవని ఆశించారు. 1919 సంవత్సరం మొదట్లో ఆయన భారతదేశం తిరిగి వచ్చారు. అనారోగ్యంతోనే 1919 మార్చి 27న ఇల్లు చేరాడు. అలానే అనారోగ్యంతో, బాధతో, అసహనంతో ఎన్నో సిద్ధాంతాలూ, ఫలితాలూ సాధించాడు. హార్డీకి 1920 జనవరి 12న చివరి ఉత్తరం రాశాడు. దానితో పాటు ఐదు పూర్తి టావుల గణిత ఫార్ములాలు పంపాడు. అదే చివరి ఆవిష్కరణ అని హార్డి పేర్కొన్నారు. మద్రాసులోని చెట్‌పట్‌లో ఒక ఇంటిలో ఉంటూ క్షయవ్యాధితో బాధపడుతూ కూడ పరిశోధనలు కొనసాగించాడు. మద్రాసు యూనివర్శిటీవారు 'రిసెర్చ్ ప్రొఫెసర్' పదవిని సృష్టించి, ఆ పదవిలో నియమించి గౌరవించిరి. కాని భయంకర క్షయవ్యాధి వారిని 33 ఏళ్ళవయస్సులోనే నూరేళ్ళ జీవితాన్ని హరించడంతో క్రీ.శ. 1920 ఏప్రిల్ 26 దివంగతులైనారు.

గౌరవాలు - సత్కారాలు : రామానుజన్ గణితశాస్త్రంలో చేసిన కృషి అమూల్యం మరియు అమోఘము. ఆయిలర్ జాక్ చీ వంటి గణితశాస్త్రజ్ఞుల కోవలో చేర్చబడ్డారు. 1918లో రాయల్‌సొసైటీ విశిష్ట సభ్యుడుగా ఎంపిక కాబడ్డారు. రాయల్‌సొసైటీ లో రెండవ భారతీయుడుగా ట్రినిటి కేంబ్రిడ్జి కాలేజీఫెలోషిప్ పొందిన మొదటి భారతీయుడిగా పేరు పొందాడు. రామానుజన్ స్మృతికి చిహ్నంగా రామానుజన్ అవార్డు నెలకొల్పబడింది. తపాలాబిళ్ళను విడుదల చేయడం జరిగింది. మద్రాసు వ్యాపారవేత్త శ్రీ అళగప్ప చెట్టియార్ రామానుజన్‌పేర ఒక గణితశాస్త్ర అధ్యయన సంస్థను నెలకొల్పారు. మద్రాసు యూనివర్శిటీ దీనిని నిర్వహిస్తున్నది. మద్రాసులో ఆయన నివసించిన ఇంటి సింహద్వారంపై 'శ్రీనివాస రామానుజన్ ప్రఖ్యాత అద్భుత భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు 1913లో ఇక్కడ నివసించారు'' అని వ్రాయించిన ఫలకాన్ని భారత ప్రభుత్వము అమర్చినది. రామానుజన్ శతజయంతి ఉత్సవాలను 1987 దేశవిదేశాలలో జరుపుకోవడం ఆయన ప్రతిభకు నిదర్శనం.

శ్రీనివాస రామానుజన్ అనన్యసామాన్య మేధాసంపత్తితో అంతర్జాతీయంగా గణితశాస్త్రంలో మాతృదేశానికి ఎంతో కీర్తి ప్రతిష్టలు తెచ్చిన మణిపూస - శ్రీనివాస రామానుజన్ చిరస్మరణీయుడు. రామానుజన్ గౌరవార్థం వారి పేరిట రామానుజన్ అవార్డును నెలకొల్పారు. మద్రాసు విశ్వవిద్యాలయంలో రామానుజన్ ఇన్‌స్టిట్యూట్‌లను రూపొందించారు. ఇలా రామానుజన్ చిరంజీవిగా నిలిచిపోగలిగారు.

మీకు తెలుసా!

1. గోదావరి జన్మస్థలం
2. డోడో అనగా
3. సోక్రటీస్ జన్మించిన సంవత్సరం నివాసం.
4. మనకు స్వాతంత్ర్యము వచ్చిన తర్వాత ఆఖరిగవర్నర్ ఎవరు.
5. జ్ఞానాన్ని ప్రసాదించే హిందూ దేవుడు.
6. దైవలీలన్ని గాంచేస్తూ తిగే ఋషి.
7. జాతీయ అక్షరాస్యత శాతం.
8. కొలంబస్ జన్మ స్థలం.
9. కెన్యా రాజధాని.
10. బంగ్లాదేశ్ తొలి అధ్యక్షుడు
11. 1492లో అమెరికాను కనుగొన్న ఇలాటియన్‌నావికుడు.
12. సెట్‌స ఆఫ్ పోప్స్ అని నగరానికి పేరు.
13. భారత దేశంలో పగలు ఎక్కువగా మాసంలో ఉండును.
14. అసలే జనాభా లేని భూఖండం.
15. తైవాన్ పాత పేరు.
16. మహా రాష్ట్రంలోని బొంబాయి నగరంలోని పార్కు పేరు, దాని లోని గొప్ప కట్టడం.
17. నైటింగల్ జన్మించి, మరణించింది.
18. నైటింగేల్‌కు సైనికులు పిలిచేవారు.
19. గాలిలోశబ్దవేగం.
20. ఢిల్లీలో మొగలు కట్టిన ఆఖరి కట్టడం.
21. ల్యాండ్ ఆఫ్ ది మార్నింగ్ కామ్ దేశానికి సంబంధించిన ది.
22. కుంభమేళా నాలుగు నగరాలలో జరుగును. వాటిలో ఒకటి అలహాబాద్‌మిగిలిన మూడు.
23. భారత దేశానికి సముద్ర మార్గాన్ని కనుగొన్నవారు.
24. లీసింగ్ టవరులో ఉంది.
25. రియాద్ దేశపు కరెన్సీ.
26. ఎర్రటి వెలుగులు ఆకు పచ్చ ఆకులను ఉంచిన అవి కనుపించు విధానం.
27. ప్లయింగ్ సిక్కు అని అందురు.
28. ఇశ్రాయిల్‌లో జీసెస్ క్రీస్తు జన్మించిన నగరం.
29. పోలియో పీడితులకు ప్రాణ దాత.
30. తొలిసారిగా ఔషధ ప్రస్తావనలున్న గ్రంథం.

జవాబులు

1) నాసిక్ త్రయంబకమ్ 2) లావుగా పెద్దదిగా ఉండు ఒక రకం పక్షి, 3) క్రీపూ. 399-470 మధ్య, 4) లార్డ మౌంట్‌బేటన్, 5) గణపతి, 6) నారద మహర్షి, 7) 52.11 శాతం, 8) ఇటలీలోని జెనివాలో, 9) నైరోబి, 10) షేక్ ముజబూర్ రహెమాన్, 11) కొలంబస్ 12) రోమ్ నగరం, 13) జూన్‌లో, 14) అంటార్కిటికా, 15) ఫర్మోసా, 16) కమలానెహ్రూ పార్కు, మదర్ మెబ్బర్డ్ షూ, 17) 1820 లో పుట్టి 1910లో మరణించింది, 18) లేడీ విత్‌ది లాంప్, 19) సకనుకు 300 కి.మీ., 20) సప్తర్‌జంగ్ సమాధి, 21) కొరియా, 22) నాసిక్, ఉజ్జయినీ హరిద్వార్,23) వాస్కోడిమా,240 ఇటీలు, 25) సౌదీ అరేబియా, 26) నలుపు రంగు, 27) మిాల్కసింగ్, 28) బెత్లెహామ్, 29) అల్బర్ట్ సాచిన్, 30) అథర్వణవేదం.

ప్రపంచ ఆహార సమస్య - ఒక పరిశీలన

- జి.వి. నాగమల్లేశ్వరరావు, చింతూరు

షుమారు 570 కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభాలో 80 కోట్లమంది అంటే 14% మంది ఆహారం కోసం అలమటిస్తున్నారు. ఆహారకొరత నెదుర్కొంటున్న 82 దేశాలలో 42 సబ్‌సహారా ఆఫ్రికా దేశాలు, 19 ఆసియాదేశాలు ఉన్నాయి. ఇప్పటివరకు అభివృద్ధి చెందిన, సామ్రాజ్యవాద దేశాలు వర్ధమాన దేశాల నుండి వీలైన రూపాలలో వీలైనంత దోచుకోవడంతోపాటు, ఆ దేశాలలోని వ్యవసాయాన్ని నాశనం చేయుట వలన ఈ పరిస్థితి దాపురించింది. వెనుకబడిన దేశాల అభివృద్ధికి అభివృద్ధి చెందినదేశాలు తమతమ జాతీయాదాయంలో 10%ను వర్ధమాన దేశాలకు సాయం చేయాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం చేసిన తీర్మానాన్ని పట్టించుకున్న వారు లేరు. నానాటికీ తీవ్రరూపం దాలుస్తున్న 'ప్రపంచ ఆహార సమస్య' పరిష్కారానికి కూడ ధనికదేశాలు ఆసక్తి చూపటంలేదు.

ఈ పరిస్థితుల్లో 1996 నవంబర్ 13 నుండి 17 వరకు "ఐక్యరాజ్య సమితి ఆహార, వ్యవసాయ సంస్థ" ఆధ్వర్యంలో ఇటలీ రాజధాని రోమ్‌లో "ప్రపంచ ఆహార శిఖరాగ్ర సదస్సు" జరిగింది. ఈ సదస్సుకు ఆతిధ్యదేశమైన ఇటలీ మినహా, మిగిలిన జి-7 దేశాల ప్రధాని లేదా అధ్యక్షుడు హాజరు కాలేదంటే పెట్టుబడిదారీ దేశాలు ఈ సదస్సుకిచ్చిన ప్రాధాన్యత అర్థం చేసుకోవచ్చు. తృతీయ ప్రపంచ దేశాలను దోపిడీ చేయటంలో ఉన్న ఆసక్తి, వారికి సహాయమందించటంలో లేదనే తమ నైజాన్ని మరొక్కమారు చాటుకున్నాయి. 2015 నాటికి ప్రపంచ ప్రజలందరికీ ఆహారం పొందే ప్రాథమిక హక్కు కల్పించాలని, పోషకాహారలోపంతో బాధపడేవారిని ప్రస్తుతమున్న దానిలో సగానికి తగ్గించాలనే విషయంలో సదస్సు అంగీకారానికి వచ్చినా, దానికి తగిన నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళిక రూపొందించలేదు.

వర్ధమాన దేశాలను వివిధ రూపాలలో దోచుకొని అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాలు ఇప్పటివరకు సాధించిన లాభాలలో కొంతభాగం వ్యవసాయ రంగానికి కేటాయిస్తూ విస్తృతమైన ఉత్పత్తులు సాధించగల్గుతున్నాయి. తృతీయ ప్రపంచ దేశాలకు ఆశక్తి లేక వెనుకబడి ఉన్నాయి. అటువంటి దేశాలకు నూతన వంగడాలను సృష్టించడం, ఆధునిక సాగు పద్ధతులు అనుసరించేందుకు ధనిక దేశాలు సహాయమందించే ప్రయత్నాలు చేయకుండా అందరికీ ఆహారభద్రత కల్పించడం సాధ్యమయ్యేనా?

ప్రపంచలోని కొన్నిదేశాలు అవసరమైన ఆహారపదార్థాలను ఉత్పత్తి చేయలేక పోవుట వలన ప్రజలందరికీ అహారాన్ని అందించలేక పోతున్నాయి. ఉదా : ఆఫ్రికా దేశాలు (2) మరికొన్నిదేశాలు అవసరమగు ఆహారోత్పత్తి చేసినప్పటికీ ప్రజలందరికీ ఆహారాన్ని అందించలేకపోతున్నాయి. ఉదా : భారత్ (3) కొన్ని దేశాలు సరిపడా పండించటంతోపాటు ప్రజలందరికీ ఆహారాన్ని అందించగల్గుతున్నాయి. ఉదా : చైనా.

గత 20 సం॥గా ప్రపంచంలో జనాభా పెరుగుదలకు మించి 20% అధికంగా ఆహారోత్పత్తి జరిగింది. కనుక జనాభా పెరుగుదల వల్లే ఆహారసమస్య వచ్చినదనే వారి వాదనలో పసలేదు. వరల్డ్‌వాచ్ అధ్యక్షుడు లెస్టర్‌బ్రౌన్ "పాకిస్థాన్ నుండి దక్షిణకొరియావరకు గల ఆసియా దేశాలలో జనాభా పెరుగుదలతో పాటు ఆ ప్రాంతాలలో నివశిస్తున్న 310 కోట్లమంది జీవన ప్రమాణాలు పెరుగుతుండటం ప్రపంచప్రజల ఆహారభద్రతకు ముప్పు తెస్తుంది అని వాపోయారు. వాస్తవాలను పరిశీలిస్తే భారతదేశం, ఇతర వర్ధమాన దేశాలలోను 1961-91 మధ్యకాలంలో జనాభా 2 రెట్లు పెరుగగా, గోధుమ ఉత్పత్తి 5 రెట్లు, ఇతర ఆహార ధాన్యాల ఉత్పత్తి 2 1/2 రెట్లు పెరిగింది. కనుక బ్రౌన్ ప్రకటన తప్పని తేలుతుంది.

వాస్తవానికి ధనికదేశాల ప్రజలు వర్ధమాన దేశాల ప్రజలతో పోలిస్తే 10 రెట్లు ఎక్కువ ఆహారం తీసుకుంటున్నారు. విపరీతమైన ఆర్థిక వ్యత్యాసాలు దీనికి కారణం. ఉదా: 1996 లెక్కలను బట్టి మనదేశంలో కనీసరోజు వారీ వేతనం 40 రూ॥లు మాత్రమే ఉండగా, అమెరికన్ పౌరుని కనీసరోజువారీ వేతనం 43.2 డాలర్లు, అంటే 1500రూ॥లు. క్యాలరీల లెక్కలో చూసుకుంటే సగటుమనిషి జీవించడానికి 1400 క్యాలరీల శక్తినిచ్చే ఆహారం సరిపోతుంది. వర్ధమానదేశాల ప్రజల ఆహారంలో క్యాలరీలు ప్రధానంగా కాయధాన్యాలు, పప్పుల నుండి లభిస్తుండగా, పశ్చిదేశాల ప్రజలు పాలు, గ్రుడ్లు, మాంసం అధికంగా తీసుకుంటారు. 1 క్యాలరీ మాంసం ఉత్పత్తి చేయటానికి 11 క్యాలరీల ధాన్యం మేత పెట్టాలి.

ప్రపంచంలోని దేశాల మధ్యనున్న విపరీతమైన ఆర్థిక వ్యత్యాసాల వలన వర్ధమాన దేశాలలో ఉత్పత్తయ్యే పోషకాహారాన్ని పశ్చిమదేశాలు ప్రత్యేకంగాను, పరోక్షంగాను లాగేస్తున్నాయి. మనదేశంలోని సారవంతమైన వరిపొలాలను రొయ్యలచెరువులుగా మార్చిపండించిన రొయ్యలను మనం తినలేక పోతున్నాం. పశ్చిదేశాల ప్రజల ఆహారంలో అవి దర్శనమిస్తాయి.

పశ్చిమ దేశాలు వర్ధమానదేశాల వ్యవసాయంలో జోక్యం చేసుకోవడం వలన ఆ దేశాల ప్రజలు ఆహారభద్రతకు ముప్పుతెస్తున్నాయి. పెట్టుబడిదారీ దేశాల గోడౌన్లలో నిల్వ ఉన్న ఆహారధాన్యాలకు మార్కెట్ కోసం ఆదేశాలలో పరిశ్రమల కవసరమైన వాణిజ్యపంటల ఉత్పత్తి ఖర్చు ఎక్కువ ఉండుటవలన, అందుకవసరమైన వాణిజ్యపంటలను వర్ధమానదేశాలలో ప్రోత్సహించి, తక్కువ ధరకు దిగుమతి చేసుకొని అధికలాభాలను ఆర్జించడం కోసం మార్గాలను వెతుకుతున్నాయి. డంకెల్ ప్రతిపాదనల సారం నుండి పుట్టుకొని వచ్చిన 'ప్రపంచవాణిజ్య సంస్థ' పెట్టుబడిదారీ ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందించిన షరతుల ప్రకారం దేశ అవసరాలతో నిమిత్తం లేకుండా 'దేశానికి అవసరమైన ఆహారపదార్థాలలో 3% విదేశాల నుండి దిగుమతి చేసుకోవాలి ఆహారధాన్యాల దిగుమతి నిబంధనలు సరళతరంచేయాలి. అప్పు తీర్చటానికి అవసరమైన విదేశీమారక ద్రవ్యాన్ని ఆర్జించటం కోసం వాణిజ్యపంటల ఉత్పత్తిపెంచాలనే నిబంధనలు సామ్రాజ్యవాద దేశాల ఆకాంక్షలను నెరవేర్చటంతో పాటు, వర్ధమానదేశాలు ఆహారపదార్థాలకై క్రమంగా ఆ దేశాలపై ఆధారపడేట్లు చేయడానికి ఉద్దేశించినవే.

ఈ విధంగా వర్ధమాన దేశాలలో వ్యవసాయం ఆయాదేశాల ఆహారభద్రత, ఇతర అవసరాలను బట్టి కాకుండా, పశ్చిమదేశాల పరిశ్రమలకు ముడిసరుకులుగా ఉపయోగపడే వాణిజ్య పంటలను ఎక్కువ ప్రోత్సహించుట వలన ఆహారభద్రతకు ప్రమాదం ఏర్పడుతుంది. ఆహారపదార్థాల సక్రమ పంపిణీ వ్యవస్థ లేకపోవడం ఆహారసమస్యకు మరోకారణం. మన దేశంలో పరిస్థితి : మనదేశంలో 19 కోట్ల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తి జరుగుతుంది. 90 కోట్ల మందికి పౌష్టికాహారం అందించటానికి 16.5 కోట్ల టన్నుల ఆహారపదార్థాలు సరిపోతాయని అధికారిక అంచనా. మొత్తం ఉత్పత్తిలో 10% విత్తనాలకు మినహాయించినప్పటికీ మనదేశంలో అందరికీ ఆహారం పుష్టిగా ఉండాలి. కాని 25 కోట్లమందికి అంటే షుమారు 28% మందికి రెండుపూటలా తిండి దొరకటంలేదు. జనాభాలో 30% మంది పౌష్టికాహారలోపంతోను,

50% పైగా ప్రజలు ప్రోటీన్ల లోపంతోను బాధపడుతున్నారు. గర్భిణిమహిళల పౌష్టికాహారం లోపం వలన, పుట్టే ప్రతి ముగ్గురు శిశువులలో ఒకరు నిర్ణీత బరువుకన్నా తక్కువ బరువుతో పుడుతున్నారు. ప్రతియేటా 1.2 కోట్లమంది పిల్లలు ఆహారలేమితో వచ్చే జబ్బులవలన చనిపోతున్నారు. అదే సందర్భంలో 20% మంది అతిగా తినటంవల్ల వచ్చే జబ్బులతో బాధపడ్తున్నారు. ప్రభుత్వ గోడౌన్లలో 1.6 కోట్ల టన్నుల ఆహారధాన్యాలు మూలుగుతున్నాయి. సక్రమమమైన ఆహారపంపిణీ వ్యవస్థ లేకపోవటం ఒక కారణమైతే ప్రజలకు జీవనోపాధి కల్పించటంలోను, వారి కొనుగోలు శక్తి పెంచుటలోను విఫలమైన మన వ్యవస్థ మరొక కారణం.

చైనాలో పరిస్థితి : భారత్, చైనాలు రెండూ వ్యవసాయ ప్రధానమైన దేశాలు. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 2 సం॥ల తర్వాత చైనా విముక్తి పొందినది. మనదేశం కన్నా 30 కోట్లమంది జనాభా ఎక్కువ. మనదేశ వ్యవసాయభూమిలో సగం మాత్రమే చైనాలో వ్యవసాయ యోగ్యమైన భూమి ఉంది. అయినప్పటికీ మనకన్నా 2 1/2 రెట్లు ఎక్కువ అంటే 47 కోట్ల టన్నుల ఆహారధాన్యాలను పండిస్తున్నారు.

దానికి ప్రధాన కారణం వ్యవసాయరంగానికి ఆదేశప్రభుత్వాలు ఇచ్చిన ప్రాధాన్యత. అక్కడి ప్రభుత్వం భూమిని గ్రామీణ ప్రజలకు పంచినది. భూమి పంచటంతోపాటు రైతులకు కావలసిన ఎరువులు, విత్తనాలు, ఇతర వ్యవసాయ పెట్టుబడులు ప్రభుత్వ సంస్థల ద్వారా సమకూరుస్తారు. 1981-85 మధ్యకాలంలో మనదేశం వ్యవసాయ పెట్టుబడులకు 45 కోట్లు డాలర్లు మాత్రమే ఖర్చు చేయగా చైనా 171 కోట్ల డాలర్లు ఖర్చుచేసినది. మనదేశంలో 45% భూమికి సేద్యపు నీటి సౌకర్యం ఉండగా, చైనాలో 95% భూమికి ఆ సౌకర్యం ఉంది. మనదేశంలో ఎకరాకు 12 బస్తాల పంటదిగుబడి ఉండగా, చైనాలో 24 బస్తాలు ఉంది. అక్కడ వ్యవసాయంతోపాటు గ్రామీణ పరిశ్రమలు, వ్యాపారవాణిజ్యాలు విస్తరించటంలో చైనా ప్రజలందరికి కొనుగోలు శక్తి గణనీయంగా పెరిగి, పండించిన ఆహారం అంతటినీ సంతృప్తిగా తినగల్గుతున్నారు. మనదేశంలో 19 కోట్ల టన్నులే పండినప్పటికీ 1.6 కోట్ల టన్నులు గోడౌన్లలో మూలుగుతున్నాయి. ఒక వయోజనుడికి అతను చేసే పనిని బట్టి రోజుకు 700-800 గ్రాముల ఆహారధాన్యాలు అవసరం కాగా, చైనాలో ఈనాడు 1100 గ్రాములు లభ్యమౌతున్నాయి. మనదేశంలో 478 గ్రాములే అందుబాటులో ఉన్నాయి. అందువలన ప్రజలందరికీ సరిపడా ఆహారం పండించాలన్నా, పండిన ఆహారం అందరికీ అందుబాటులోనికి రావాలన్నా వ్యవసాయరంగంలో ప్రభుత్వపెట్టుబడిని పెంచటం, సాగుభూమిని దున్నేవాడికి పంచటం ముఖ్యమని చైనా అనుభవం చెబుతోంది. మన ప్రభుత్వాలు ఆదిశగా ఆలోచించాల్సి ఉంది.

2015 నాటికి నేడున్న అన్నార్తుల సంఖ్యను సగానికి తగ్గించాలనేది ప్రపంచ ఆహారసదస్సు లక్ష్యం. ఆ లక్ష్యం నెరవేరాలంటే

1. భూ సంస్కరణలు అమలు జరిపి, దున్నేవానికి భూమి పంచాలి.
2. వ్యవసాయరంగంపై ప్రభుత్వ పెట్టుబడులు పెంచాలి. వ్యవసాయ పరిశోధనలు, నీటిపారుదల సౌకర్యాలకు అధికప్రాధాన్యత ఇవ్వాలి.
3. అందరికీ ఆహార పదార్థాలు అందేలా సక్రమ ఆహార పంపిణీ వ్యవస్థ ఉండాలి.
4. వర్ధమానదేశాల వ్యవసాయ రంగంలో సామ్రాజ్య వాద దేశాల జోక్యం ఉండకూడదు.
5. ఐక్యరాజ్యసమితి తీర్మానం ప్రకారం సామ్రాజ్యవాద, ధనికదేశాలు వర్ధమానదేశాలకు ఇతోధిక సహాయం అందించాలి.

ఆలోచించండి

- పులాల సంజీవయ్య, వీణవంక

I. చెప్పండి చూద్దాం :

1. ఒకే త్రాడు క్రింద వందమంది నివసిస్తారు. ఇదేమిటి?
2. మూడు సంఖ్యలలో మొదటి రెండింటి మధ్య తేడా 4, చివరి రెండింటి మధ్య భేదం 22, వాటి మొత్తం 81. అవేమిటి?
3. 7 నుండి 22 అంకెలు వాడి 58 వచ్చేటట్లు అమర్చండి.
4. శ్యాం కొన్న దానిమ్మకాయలోని గింజల సంఖ్య. ఫ్రిజ్‌లోనున్న బత్తాయిలతొనలకు 65 రెట్లు. బత్తాయి తొనల సంఖ్య వంద వర్గమూలానికి సమానం. దానిమ్మ గింజలెన్ని?
5. మూడు సంఖ్యలను ఆరోహణ క్రమములో వ్రాస్తే మూడింటి మొత్తం 44. తొలిరెంటికి మధ్య భేదం 3. మూడోదానికన్న రెండవది 5 తక్కువ. మొదటి రెంటి వర్గాల మధ్య తేడా 75, చివరి రెంటి వర్గాల భేదం 125 అయిన 3వ సంఖ్య ఎంత?

II. భాషతో భేటి :

1. ఆంగ్ల "డాటా"ను క్రింది నుంచి చూస్తే ఒక రాజకీయాస్త్రము కనపడుతుంది.
2. అతనిని 'రిమాండు'లో పెడితే అతని ప్రవర్తనలో మార్పు వచ్చిందనెడి గ్రామీణ పదమేది?
3. ఆంగ్ల "ధృవపత్రము"లను పిల్లులు ఎత్తుకొనిపోయినవి.
4. ప్రస్తుతము "గుడిసెల"లో కూడ దేవాలయాలు నిర్మిస్తున్నారు.
5. "ఈనాడు" దినపత్రికకు 25 ఏండ్ల వయస్సు వచ్చింది.
6. కాలిన "పరికరము"ను చేతితో పట్టుకోరాదు.
7. పరీక్షలను వాయిదా వేస్తే విద్యార్థులు కోర్టులో వేసేదేమిటి?
8. "విలాసాలు" చేయుటకు సంవత్సరము అవసరంలేదు.
9. స్త్రీల "కోరికలు" తీరాలంటే వస్త్రాలు తప్పక కొనాలి.
10. "దోసిలి" చాపండి ప్రసిద్ధ సినీనటి కనపడుతుంది.

III. పదకేళి : ఈ అక్షరాలను ఒక క్రమములో వ్రాస్తే ఒక పదం వస్తుంది. Round చేసిన గడిలోని అక్షరాలను ఒక క్రమములో వ్రాస్తే మరో కొత్త పదము ఏర్పడుతుంది.

1. మ ణ ం రా బా — 1 - - - ం
2. కు ర ఆ కూ — 2. ం - - ం
3. ర్ణ ల శా ప — 3. - - ం -
4. ని పా కు కి టు — 4. - - ం -

IV. నానుడి : దీనిలో 20 అక్షరాల సామెత ఉంది.

హ	ద	పె	య్యి	విం	దా
తా	నీ	యూ	చే	గో	నో
ను	ఎ	ర్ర	ను	నా	రే
అ	ద	వా	పు	తి	య్యి
హ	న్న	మ	బా	తి	ద
ట్లు	ద్దు	చె	య్యి	నం	ది

జవాబులు : I. చెప్పండి చూద్దాం : 1. చీపురుకట్ట 2) 17, 21, 43

3)

13	20	8	17
18	7	19	14
15	10	22	11
12	21	09	16

4) 650
5) 19

II. భాషతో భేటి : 1. DATA - TADA 2. మారిందు 3) Certificates - Cats 4) గుడిసె - గుడి 5) ఈడు 6) కరము 7) దావా 8. సాలు 9. కోకలు 10. అంజలి

III. పదకేళి : 1. రామబాణం 2. ఆకుకూర 3. పర్ణశాల 4. కునికిపాటు Round - "ఆశాకిరణం"

IV. నానుడి : "నీ ఎడమ చెయ్యి తియ్యి నా పుర చెయ్యి పెడతాను అన్నట్లు'

హద్దు మీరిన ఆత్మ విశ్వాసమే అహంభావానికి తొలిమెట్టు

- కె. శ్రీనివాసులు

. ఒకనాడు శ్రీకృష్ణదేవరాయలు తన భువన విజయంలో కొలువు దీరిన సమయంలో సభనుద్దేశించి "ఈ సభలో పండితులు, కవులు, పెద్దలు అనేక మంది వున్నారు. మనందరిలో ఎవరు స్వర్గానికి వెళతారు? దయచేసి నా ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను" అంటాడు. రామరాజ భూషణుడు, అల్లసాని పెద్దన లాంటి పెద్దలంతా మాటలు, వర్ణనల తేడాతో ఒకేరకమైన సమాధానం చెప్పారు. "మహారాజా! మీరు గొప్ప చక్రవర్తులు, పండితులు, కరుణా సముద్రులు, ప్రజలను కన్నబిడ్డల్లాగా చూసుకుంటున్నారు. స్వర్గానికి వెళ్ళటానికి ఈ సభలో మీకు తప్ప ఎవరికి అర్హత వుంది? మీరే వెళతారు" వారంతా ముక్తకంఠంతో చెప్పిన సమాధానం అది. కానీ తెనాలిరామకృష్ణుడు మాత్రం మౌనంగా వున్నాడు. అప్పుడు రాయలు "ఏం! రామకృష్ణకవీ! మీ అభిప్రాయం చెప్పారు కాదే? ఈ సభలోని వారిలో ఎవరు స్వర్గానికి వెళతారో చెప్పండి' ' అని మళ్ళీ అడిగాడు. రామకృష్ణుడు వెంటనే లేచి, "నే పోతేపోవచ్చు, మహారాజా!" అంటాడు. సభలో కలకలం బయలుదేరింది. అందరూ రామకృష్ణుడి వైపు వింతగా, కోపంగా, ఆశ్చర్యంగా చూశారు. రామకృష్ణుడి మాటల్లో ఏదో గూఢార్థం వుంటుందని భావించిన రాయలు, "మీ అభిప్రాయాన్ని కాస్త వివరంగా చెప్పండి రామకృష్ణ కవీ" అంటాడు. అప్పుడు రామకృష్ణుడు చిరునవ్వుతో "ఎవరిలో అయితే, 'నేను' అనే అహంభావం పోతుందో, వారు స్వర్గానికి పోతారు. 'నేను' పోతేపోవచ్చు - అన్న మాటల్లో అర్థం అదే మహారాజా అంటాడు. రామకృష్ణుని మాటల్లోని నిగూఢ తత్వాన్ని తెలుసుకుని రాయలతో సహా సభలోని వారంతా హర్షాన్ని వెలిబుచ్చారు.

'స్వర్గం' అనే మాటను 'ఒక ఉన్నతస్థానం'గా సవరించుకుంటే స్వర్గనరకాలను నమ్మని హేతువాదులు, భౌతికవాదులు కూడా పై సూక్తి నుండి గ్రహించాల్సింది చాలా వుంది. 'నేను' అనే అహంభావాన్ని దరికి రానివ్వని వ్యక్తే ఉన్నతుడు కాగలడు. ఎంతటి గొప్ప వ్యక్తయినా, అతను గొప్పవాడని ఇతరులు అనుకోవాల్సిందేగాని, 'నేనింతటి గొప్పవాణ్ణి. నేను కాబట్టి ఇంత చేశాను" అనే అహంభావానికి మాత్రం లోనుకాకూడదు. నిస్వార్ధ సంఘసేవకులు తమ జీవితాలను ప్రారంభించి, అనేక త్యాగాలు చేసి, మానవసేవకే తమ జీవితాలను అంకితం చేసి, లబ్ధ ప్రతిష్టులైన ప్రజా నాయకులు, కవులు, కళాకారులు అనేకమంది వారి జీవిత కాలంలో ఏదో ఒక సమయంలో అహంభావ జాఢ్యానికి గురై, వారు పొందాల్సినంత ఉన్నతస్థానాన్ని పొందలేకపోవటాన్ని జాడ్యం ముదరడం వల్ల ఎన్నో సంవత్సరాల శ్రమ ఫలితంగా వారు పొందిన గౌరవస్థానాల నుండి పతనం కావడాన్ని మనం గమనించవచ్చు.

ఏ పని చెయ్యటానికైనా ఆత్మ విశ్వాసం అవసరం. వ్యక్తిలోని సమర్థతను వెలికి తీసేది ఆత్మవిశ్వాసమే. ఆ ఆత్మవిశ్వాసం గనక లేకపోతే "మనమేం చెయ్యగలం. మనం నిమిత్తమాత్రులం" అనే భావం చోటు చేసుకుంటుంది. ఆ పని చెయ్యటానికి మనం కాదు, వేరేవాళ్ళున్నారు అని అనుకొని "ఆరంభించరు నీచమానవులు....." అనే స్థాయికి చేరుకుంటాం. అలాకాక ఒక పనిని ఆరంభింపజేసేది, మధ్యలో దాన్ని పరిత్యజించకుండా, అన్ని విఘ్నాలను అధిగమించి. విజయాన్ని సాధించే 'ధీరులు'గా తయారు చేసేది ఆత్మవిశ్వాసమే. అయితే ఇక్కడ గమనించాల్సిన అంశమొకటుంది. ఒక పనిలో విజయాన్ని సాధించి తర్వాత కేవలం ఆ విజయాన్ని మాత్రమే చూడడం కాకుండా అందులో అనివార్యంగా వుండే లోపాలను గుర్తించి మరింత సమగ్రంగా భవిష్యత్కార్యాచరణను రూపొందించుకోవాలి. అంతేకాక ఆ విజయంలో అంతర్లీనంగా వున్న ఇతర శక్తుల, వ్యక్తుల సహకారాన్ని విస్మరించరాదు. "నేనీ పనిలో మొత్తం మీద విజయాన్ని సాధించా. మరికొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఒక ముందు మరిన్ని విజయాలను సాధించవచ్చు" అని అనుకున్నంత వరకు ఫర్వాలేదు. అలాకాక మన ఆలోచనలు అంతకంటే ముందుకు వెళ్ళినప్పుడే ప్రమాదం ఏర్పడుతుంది. "నేనీ పనిని ఎంత బ్రహ్మాండంగా చేశాను? ...... నేను కాబట్టే ఈ పనిని చెయ్యగలిగాను ...... నేను కాక ఆ సుబ్బారావో, రామారావో అయితే ఇలా చెయ్యగలిగే వారా? .... అసలు నేను తప్ప ఈ పనిని ఇంత గొప్పగా చెయ్యగలిగిన వారెవరున్నారని?" ఈ రకంగా మన ఆలోచనలు హద్దు మీరితే అహంభావ జాడ్యం అంటుకున్నట్లే కదా?

కనుక ఆత్మవిశ్వాసానికి, అహంభావానికి గల సరిహద్దు చాలా సూక్ష్మంగా వుంటుంది. అది గమనించిన వ్యక్తే ఉన్నత స్థాయికి చేరుకుంటాడు. ఇక్కడున్న జ్ఞాన సూక్ష్మమిదే.

ఈ జాడ్యం ఎవరికి సోకుతుంది ?

స్వంత ఆలోచనలు ఏర్పడని శైశవాన్ని వదిలేస్తే, బాల్యం నుండి వృద్ధ్యాప్యం దాకా జీవితకాలంలో ఎప్పుడైనా, ఎవరికైనా ఈ జాడ్యం సోకుతుంది. దీనికి వయోభేదమే కాక, లింగ, వర్గ, వర్ణ, స్థాయీ భేదాలేమీ లేవు.

నివారణ ఏమిటీ?

ఆత్మపరిశీలన: ఎప్పటికప్పుడు ఆ మాటకొస్తే ప్రతిరోజూ మనం ఆత్మ పరిశీలన చేసుకోవాలి. "ఇవాళ నేను చేసిన పనుల్లో, వ్యవహరించిన తీరులో ఎక్కడైనా 'అహం' చోటు చేసుకుందా? ఏ సందర్భంలోనైనా నేను హద్దుమీరానా?' అని మనకుమనం పరిశీలన చేసుకోవాలి. ఈ ప్రక్రియ ఒకనాటికి ఆపేదికాదు. కాలపరిమితి లేదు.

మిత్రుడి సలహా: మనని పొగిడే వారు కాకుండా మన లోపాలను సహేతుకంగా ఎత్తిచూపే వారే సరియైన మిత్రులు. ప్రతివారికి ఒకరిద్దరు ఇలాంటి మిత్రులుండటం అవసరం. మనకి తెలియని మన లోపాలను వారి ద్వారా తెలుసుకోవచ్చు. ఏదైనా సందర్భంలో మనం 'అహంభావాన్ని' ప్రదర్శించామా అనే విషయాన్ని కూడా వారి ద్వారా తెలుసుకుని, సవరించుకోవచ్చు.

చిత్తశుద్ధి : ఆత్మపరిశీలన చేసుకోవటానికైనా, మిత్రుని సలహా తీసుకోవటానికైనా ముందు మనకు చిత్తశుద్ధి వుండాలి. మన చిత్తశుద్ధి ఏ మేరకుందో, ఆ మేరకే పై రెండు అంశాలు సత్ఫలితాలనిస్తాయి. చిత్తశుద్ధిలేని ఆత్మపరిశీలన 'ఆత్మవంచన'గా మారుతుంది.

'అసలు నాకు అహంభావమేమిటీ? చాలా బాగా వ్యవహరిస్తానని, సమర్థుణ్ణని అందరూ అంటున్నదే కదా? అందరూ అనే విధంగా నేనూ అనుకుంటే తప్పేమిటీ?" అనుకోరాదు. ఎన్నిపనులు చేసినా, ఎన్ని విజయాలు సాధించినా నమ్రత నిలుపుకోవడంలోనే ఔన్నత్యముంది. పూర్ణత్వముంది.

(ప్రజాశక్తి సౌజన్యంతో)

సెక్రటేరియట్ వద్ద 1000 మందితో పికెటింగ్

ఏజన్సీ అలవెన్సులు కొనసాగిస్తూ వెంటనే ఉత్తర్వులు యివ్వాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలు బడ్జెటు కంట్రోలు నుండి తొలగించాలని, వారికి 1992 పి.ఆర్.సి. బకాయిలు చెల్లించాలని, విద్యారంగంలో అప్రెంటిస్ విధానాన్ని రద్దుచేసి టైంస్కేలు యివ్వాలని, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు అన్నిరకాల ప్రమోషన్లు లభించే విధంగా తగు ఉత్తర్వులు వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం హామీ యిచ్చిన అన్ని సమస్యలపై వెంటనే ఉత్తర్వులు యివ్వాలని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి తరలి వచ్చిన దాదాపు 1000 మంది ఉపాధ్యాయులు ఉద్యోగులు 12.2.97న టాంక్‌బండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పికెటింగ్ జరిపారు. వీరిలో 100 మందికి పైగా మహిళలు వున్నారు.

హామీలు వద్దు - ఆచరణ కావాలి, ఉపాధ్యాయుల ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి, ఉపాధ్యాయుల ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తీర్చని హామీలను అమలుపరచలేని ప్రభుత్వ మొండివైఖరి నశించాలి, సమస్యలు తేలేదాకా పోరాటం సాగిస్తాం - అని పికెటింగ్‌లో పాల్గొన్నవారు చేసిన నినాదాలు ప్రజలను బాగా ఆకర్షించాయి. పికెటర్లు తాము పికెటింగ్ చేయవలసిన అవసరాన్ని, తమ కోర్కెలను వివరించే కరపత్రాలను ప్రజలందరికి పంచారు. హడావిడిగ వెళుతున్న ప్రజలు తమను ఆపివేశారని ఆగ్రహం చెందక కరపత్రాలను చదివి నినాదాలు విని వాటిలోని ఔచిత్యాన్ని గమనించి సానూభూతిని మద్దతును ప్రకటించారు.

యు.టి.యఫ్. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డి. రామిరెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కె.జోజయ్య, ఐక్య ఉపాధ్యాయ పత్రిక సంపాదకులు శ్రీ కె.కేశవరెడ్డి, రాష్ట్రకార్యదర్శి శ్రీ యన్. రమణయ్యశాస్త్రి, శ్రీమతి సి.కమలకుమారి, యింకా యితర కార్యదర్శివర్గ సభ్యుల సారధ్యంలో పికెటర్లు బాచీలుగా టాంక్‌బండ్ కూడలికి చేరుకొన్నారు. ఒక బాచీ రోడ్లకూడలిలోనికి చొచ్చుకొని పోయి బైఠాయింపు జరిపి నినాదాలు యిస్తుండగా కార్యకర్తలు అన్ని వైపుల ఆగిపోయిన వాహనాల వద్దకు, ఫుట్‌పాత్‌లపై నిలుచుని వీక్షిస్తున్న ప్రజలవద్దకు వెళ్లి కరపత్రాలు పంచారు. సమస్యలను వివరించారు. అంబేద్కర్ విగ్రహం నుండి రోడ్లపై అన్నివైపులా ఎటుచూసినా మినీ మీటింగులు జరుగుతున్నట్లున్నది. ప్రజలు హడావుడిగా ముందుకు పోయే ప్రయత్నం చేయలేదు. కరపత్రాలు చదివారు. కార్యకర్తలు చెప్పే విషయాలు విన్నారు. క్రమశిక్షణాయుతంగా వ్యవహరిస్తున్న పికెటర్లను, కార్యకర్తలని చూశారు. సమస్యలు పరిష్కరింపబడాలని ఆకాంక్షించారు. పోరాటానికి మద్దతు ప్రకటించారు.

పోలీసులు రంగప్రవేశం చేశారు. ఒక బాచీని అరెస్టు చేసి పోలీస్ వేను ఎక్కిస్తుండగా వేరొక బాచీ బైఠాయింపు జరపడం అరెస్టులు కరపత్రాల పంపిణీ, విషయాలపై వివరణ - ఈ ప్రక్రియ అరగంటకు పైగా సాగింది. ముఖ్యంగా మహిళలు శ్రీమతి సి.కమలకుమారి, శ్రీమతి సంయుక్తల నాయకత్వంలో పికెటింగ్‌లో పాల్గొని ప్రదర్శించిన ఉద్యమస్ఫూర్తి ప్రశంసనీయం.

భద్రాచలం, రంపచోడవరం నుండి బస్సులలో పికెటింగ్‌లో పాల్గొనడానికి తరలివచ్చిన ఉపాధ్యాయులు ఇందిరా పార్కు నుండి వస్తుండగా పోలీసులు అటకాయించారు. వారు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించడంతో పోలీసుల సహనం నశించి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. చిక్కడపల్లి ఎ.సి.పి. శ్రీ సుదర్శన్ సమయస్ఫూర్తిగా వ్యవహరించి వారందరినీ అరెస్టు చేశారు.

కరపత్రాలు పంచుతూ సమస్యలను వివరిస్తున్నప్పుడు "ఉపాధ్యాయులు బళ్లలోనేగాదు, వీధుల్లో కూడా పాఠాలు చెపుతారు" 'రెచ్చగొట్టే నినాదాలు లేవు". "క్రమశిక్షణాయుతంగా వ్యవహరించారు' ' - లాంటి స్పందనలు వినిపించాయి. ఇంత క్రమశిక్షణగా ఆందోళనలు నిర్వహిస్తే డ్యూటీ యిబ్బందిగా వుండదు.
- పోలీసుల వ్యాఖ్యానం.

అరెస్ట్ చేయబడిన ఉపాధ్యాయులు గోషామహలు స్టేడియం వద్దకు తరలించబడ్డారు. అచట జరిగిన సమావేశంలో యు.టి.యఫ్. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ రామిరెడ్డి మాట్లాడుతూ అనేక సమస్యలతో సతమతమవుతున్న ఉపాధ్యాయుల ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నదని, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. ఏజన్సీ ప్రాంతంలో గత 11 నెలలుగా అలవెన్సులు యివ్వడం లేదు అన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాలపై బడ్జెటు కంట్రోలు తొలగించాలని ఆయన డిమాండు చేశారు. 1992 నుండి పి.ఆర్.సి. బకాయిలు చెల్లించలేదని గతనెల నుండి జీతాలు కూడా చెల్లించడం లేదని చెప్పారు. ప్రావిన్షియలైజేషన్ జరిగి 15 ఏళ్లయినా పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడం లేదని, ముఖ్యమంత్రిగారి హామీలు హామీలుగానే మిగులుతున్నాయని విమర్శించారు.

ప్రధానకార్యదర్శి ఎ. వెంకటస్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉద్యోగులు మరింత సంఘటితమై తీవ్రతరమైన ఉద్యమాలు చేపట్టాలని, పాతతరం వారు చేసిన త్యాగాల ఫలితాలను అనుభవిస్తున్న మనం రానున్నతరం కోసం సమాజం కోసం మరిన్ని త్యాగాలు చేయడానికి సిద్ధంకావాలని కోరారు. యు.టి.యఫ్. స్థాపించినప్పటి నుండి వివిధ స్థాయిలలో విభిన్న పోరాట రూపాలను చేపట్టి చాలా విజయాలు సాధించామని చెప్పారు. వచ్చే మార్చిలో ఒంగోలులో జరుగనున్న ఏడవ రాష్ట్ర మహాసభలలో ఉపాధ్యాయుల ఉద్యోగుల సమస్యలతో పాటు వివిధ జీవన రంగాలకు చెందిన ప్రజలు, మహిళల సమస్యలు - మొత్తం సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై గోష్ఠులను నిర్వహించనున్నామని, ఈ సభలలో మేధావులు, రాజకీయ నాయకులు శాస్త్రజ్ఞులు పాల్గొననున్నారని, 10,000 మంది ఉపాధ్యాయులతో బృహత్తరమైన ఊరేగింపును నిర్వహించనున్నామని, దానిని జయప్రదం చేయాలని కోరారు.

సహ అధ్యక్షులు జోజయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను వివరించి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండించారు. ఉపాధ్యాయులు ప్రజలతో మరింతగా

ఏకం కావాలని కోరారు.

తమతమ సమస్యల పరిష్కారం కోసం మండల జిల్లాస్థాయిలలో చేసిన వివిధ పోరాటాలకు పతాకస్థాయిగా జరిగిన పికెటింగ్ కార్యక్రమంతో ఉపాధ్యాయులు ఉద్యోగులు ద్విగుణీకృత ఉత్తేజ ఉత్సాహాలకు పొంది ఉద్యమాన్ని మరింతగా విస్తరించాలని దృఢతరం చేసుకోవాలని, అదొక్కటే ఉపాధ్యాయ ఉద్యోగులకు సరియైన సాధనమని భావిస్తూ తమతమ ప్రాంతాలకు తరలి వెళ్లారు.

పికెటింగ్ కార్యక్రమంలోను, గోషామహల్ స్టేడియంలో జరిగిన సమావేశంలోనూ, మండల రెవిన్యూ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు, ఐ.సి.డి.ఎ., జి.సి.సి., పట్టు పరిశ్రమ, వైద్య ఆరోగ్య పాఠశాలలు, నైవాశిక ఆశ్రమ పాఠశాలలు, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, మహిళా సంక్షేమం మొదలగు సంస్థలలో పనిచేయుచున్న ఉపాధ్యాయేతర సిబ్బంది, ఉద్యోగులు, నాల్గవ తరగతి ఉద్యోగుల నాయకులు పాల్గొన్నారు.

జి.సి.సి. ఉద్యోగుల సంఘం (తూ.గో.) నాయకులు శ్రీ జె.వెంకటరావు, ఏజన్సీ ట్రైబల్ టీచర్స్ యూనియన్ నాయకులు శ్రీ బి.వెంకటేశ్వర్లు, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగుల నాయకులు శ్రీ డి.సత్యనారాయణ, రెవిన్యూ ఉద్యోగుల సంఘం (తూ.గో) నాయకులు శ్రీ డి.అప్పారావు, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘనాయకులు శ్రీ బి.రామ్‌జీ వెటర్నరీ ఉద్యోగుల సంఘం (ఖమ్మం) నాయకులు శ్రీ పి.పుల్లయ్య ప్రసంగిస్తూ రానున్న కాలంలో యు.టి.యఫ్.తో కలిసి తీవ్రతరమైన పోరాటాలు చేయటానికి తాము సిద్ధంగా వున్నామని చెప్పారు.

విద్య-ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉపాధ్యాయుల పోరాటం

విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు పోరాటం చేయాల్సిన అవసరం వుందని ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యుడు శ్రీ మోతుకూరు నరహరి అన్నారు. యు.టి.యఫ్ హైదరాబాద్ జిల్లాశాఖ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా ప్రసంగించారు. రాజ్యాంగ ఆదేశిక సూత్రాలకు వ్యతిరేకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగానికి నిధుల కేటాయింపు విషయంలో కమీషన్ల సిఫార్సులను ప్రభుత్వాలు పెడచెవిని పెడుతూ విద్య ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తున్నాయన్నారు.

యు.టి.యఫ్. హైదరాబాద్ జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ యన్.రమణయ్య శాస్త్రి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఉపాధ్యాయులు అనేక సమస్యలతో సతమతమవుతున్నా ప్రభుత్వంలో స్పందన కనిపించడం లేదన్నారు. కౌన్సిల్ సమావేశానికి జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ యం.నరేంద్రరెడ్డి అధ్యక్షత వహించారు. అసోసియేట్ అధ్యక్షులు శ్రీమతి యం.సంయుక్త తదితరులు ప్రసంగించారు. న్యూసిటీ, ఓల్డ్ సిటీ, సికింద్రాబాద్, సనత్‌నగర్ తదితర ప్రాంతాల నుండి సుమారు 200 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యదర్శి నివేదికను కౌన్సిల్ ఆమోదించిన మీదట ఈ క్రింది కార్యదర్శి వర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్షులు శ్రీ సిహెచ్.వి.రాజన్‌బాబు, ప్రధానకార్యదర్శి శ్రీ యం.నరేందర్ రెడ్డి, సహ అధ్యక్షులు శ్రీమతి యం.సంయుక్త, కార్యదర్శులు : శ్రీయుతులు జె.కృష్ణమాచారి, టి.విద్యాసాగర్, రత్నకుమార్, వీరయ్య, యల్.శ్రీరామమూర్తి. టి.పాండురంగం జె.పాండురంగారావు, యస్.వై.కొండలరావు, టి.కేశవరావు.

ప్రైవేటీకరణతో విద్య అందని మాని పండు

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం ప్రజలకు ప్రైవేటీకరణపై భ్రమలు కల్పిస్తున్నదని, సాధారణ ప్రజలు కూడా తమ వ్యక్తిగత ప్రయోజనాలు విద్య ప్రైవేటుపరంగా వున్నప్పుడే నెరవేరతాయని నమ్ముతున్నారని ఫలితంగా అందరికీ విద్య అందని మాని పండవుతుందని, కాబట్టి ఉపాధ్యాయులు ఈ ధోరణికి వ్యతిరేకంగా పోరాడాలని ఐక్య ఉపాధ్యాయ సంపాదకులు శ్రీ కె.కేశవరెడ్డి యు.టి.యఫ్. కృష్ణాజిల్లా కౌన్సిల్‌లో ప్రసంగిస్తూ చెప్పారు. కౌన్సిల్ సమావేశం జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ యన్.రామకోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

గత సంవత్సర కాలంలో యు.టి.యఫ్. జిల్లాశాఖ వివిధ యాజమాన్యాలతో జరిపిన సంప్రదింపులు, సాగించిన పోరాటాలతో కూడిన కార్యదర్శి నివేదికను ప్రధాన కార్యదర్శి శ్రీ బి.నాగేశ్వరరావు ప్రవేశపెట్టారు. వివిధ మండలశాఖల బాధ్యులు చర్చలలో పాల్గొని నిర్మాణాత్మకమైన సూచనలు చేశారు. నివేదిక కౌన్సిల్ ఆమోదం పొందింది.

రాష్ట్ర బాధ్యులు శ్రీ కె.కేశవరెడ్డి నిర్వహించిన ఎన్నికలలో ఈ క్రింది కార్యదర్శివర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొనబడింది.

అధ్యక్షులు శ్రీ బి.నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పి.వెంకటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ యన్.వరప్రసాదరావు, కార్యదర్శులు : శ్రీ యుతులు బి.జె.సుందరరావు, వి.రంగారావు, వి.రమేష్ చంద్, కె.సుబ్బారావు, పి.రాందేవ్, యస్.సాంబశివరావు, కె ఎ.విశ్వమోహన్, బి.జె.ప్రభాకరరావు, కె.సిహెచ్. మణేశ్వరరావు, వి.యస్.ఆర్.కె.ప్రసాద్, ఎ. వెంకటేశ్వరరావు

రాష్ట్రకౌన్సిలర్లు : శ్రీయుతులు బి.నాగేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు, వి.ప్రసాదరావు, యల్.బాబూరావు, ఆర్.సుబ్బయ్య, యస్.మల్లికార్జునరావు.

ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వినియోగించరాదు

ఉపాధ్యాయులను బోధనేతర పనులకు వినియోగించరాదని, డిటెన్షన్ విధానం గూర్చిన ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, 1993 నుండి బకాయి పడ్డ కంటింజెన్సీ నిధులను విడుదల చేయాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు పి.ఆర్.సి. బకాయిలు విడుదల చేయాలని, గత 8 నెలలుగా జీతాలు రాని వృత్తి విద్యాబోధకులకు వెంటనే జీతాలు చెల్లించాలని కోరుతూ యు.టి.యఫ్. శ్రీకాకుళం జిల్లాశాఖ తీర్మానించింది. సమావేశం యు.టి.యఫ్. జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ పాతిన కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరయి నిర్మాణ విషయాలపై ప్రసంగించారు.

గత సంవత్సర కాలానికి చెందిన యు.టి.యఫ్. కార్యకలాపాల నివేదికను జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బి.మోహనరావు ప్రవేశపెట్టారు. నివేదిక ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. శ్రీ వెంకటస్వామి నిర్వహించిన ఎన్నికలలో ఈ క్రింది కార్యదర్శి వర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది.

అధ్యక్షులు : శ్రీ పాతిన కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి శ్రీ బొడ్డేపల్లి

మోహనరావు. అసోసియేట్ అధ్యక్షులు శ్రీ యస్.అప్పలరాజు, కార్యదర్శులు శ్రీ యుతులు యస్. జానకిరామయ్య, వి.వి. వసంతకుమార్, కె.కామేశ్వరరావు, కె.రామలక్ష్మి, పి.మహేశ్వరరావు, బి.వి. సూర్యనారాయణ, జి.గిరిధర్, సిహెచ్. రాజారావు, రాష్ట్ర కౌన్సిలర్లు : శ్రీ పాతిన కృష్ణమూర్తి, శ్రీ బి.మోహనరావు.

సూత్రబద్ధ వైఖరి - యు.టి.యఫ్. విధానం

అవినీతి అక్రమాలు లంచగొండితనం వగైరాలకు వ్యతిరేకంగా పోరాడే సూత్రబద్ధ వైఖరిగల యు.టి.యఫ్.ను నిజాయితీపరులు ప్రోత్సహించాలని యు.టి.యఫ్. పశ్చిమ గోదావరిజిల్లా కౌన్సిల్ సమావేశంలో సందేశం యిస్తూ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ వి.డి.ఆర్. మనోహర్ పేర్కొన్నారు. 9.2.97న పశ్చిమ గోదావరి జిల్లా దెందులూరులో జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. సీనియర్ కార్యకర్త శ్రీ కృష్ణమూర్తి ఉద్యమపతాకాన్ని ఎగురవేశారు. ప్రాంతీయ ఉపసంచాలకులు లోకల్‌ఫండ్ శ్రీ ఎల్.రామకృష్ణ జిల్లా ఆడిట్ ఆఫీసర్ శ్రీ డి.యస్.ప్రకాశరావు, ప్రధాన కార్యదర్శి ఎ.పి.యల్.యఫ్. ఆడిట్ ఉద్యోగుల సంఘం శ్రీ వి.ఫల్గుణరావు జిల్లా సహాయ ఆడిట్ అధికారి శ్రీ వి.యన్.బి.కె. మోహనరావు, దెందులూరు మండల విద్యాశాఖాధికారి శ్రీ జి.రేణుకానందరావు సందేశాలు యిచ్చారు. కౌన్సిల్ సమావేశం జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ యస్.ఆర్.పోలిశెట్టి అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా జరిగిన విద్యాగోష్ఠిలో యు.టి.యఫ్. అకడమిక్ కౌన్సిల్ కన్వీనరు శ్రీ యం.ఎ.కె. దత్తు 'విద్యావిధానం - తీరుతెన్నులు' అనే అంశంపై ప్రసంగిస్తూ ఉపాధ్యాయులు చైతన్యవంతులైనప్పుడు మాత్రమే ప్రజలందరికి అవసరమైన విద్యావిధానం అమలు జరుగుతుందని అప్పటివరకు పాలకవర్గాల ప్రయోజనాలను కాపాడే విద్య బోధింపబడుతుందని చెప్పారు.

ఐక్యఉపాధ్యాయ పత్రిక సంపాదకులు శ్రీ కె.కేశవరెడ్డి 'సమాజము - ప్రచార సాధనాలు' అనే అంశంపై ప్రసంగిస్తూ ప్రచార సాధనాలు సామ్రాజ్యవాద విష సంస్కృతిని వ్యాపింపజేసే సాధనాలుగా పనిచేస్తున్నాయని, యువతను పెడమార్గం పటిస్తున్నాయని చెప్పారు. ప్రచార సాధనాలు ప్రజలను చైతన్యవంతులుగా చేసే సాధనాలుగా మలచుకోవలసిన అవసరాన్ని వివరించారు.

అనంతరం కె.కేశవరెడ్డి నిర్వహించిన ఎన్నికలలో ఈ క్రింది కార్యదర్శి వర్గం ఏకక్రగీవంగా ఎన్నుకొనబడింది.

అధ్యక్షులు : శ్రీ పి.సోమరాజు, ప్రధాన కార్యదర్శి : శ్రీ సిహెచ్. సుభాష్ చంద్రబోస్, అసోసియేట్ అద్యక్షులు : శ్రీ ఎ.ఇజ్రాయల్ రాజు. కార్యదర్శులు : శ్రీయుతులు జి.రాఘవయ్య, యం.కె. విశ్వనాథరావు, కె.నాగేశ్వరరావు, కె.రామకృష్ణ, యస్.బాలయ్య, బి.వి. రమణమూర్తి, కె.జి. సత్యనారాయణ, కె.యస్.యస్. మల్లిఖార్జునరావు, యస్.సాల్జి, బి.యస్.ప్రకాశరావు, యం.యస్.ఆర్.కె. ప్రసాద్, కుమారి జి.సత్యవతి. రాష్ట్రకౌన్సిలర్లు : శ్రీయుతలు సిహెచ్.సుభాష్ చంద్రబోస్, పి.సోమరాజు, ఎ.ఇజ్రాయల్ రాజు, కె.రాఘవరాజు, జి.రామారావు, యం.జె.డి. విలియమ్స్ జి.రామలింగరాజు. యస్.ఐ. నారాయణవర్మ, బి.రామారావు, వి.నాగేశ్వరరావు. సిహెచ్. సత్యనారాయణ, కుమారి జి.సత్యవతి.

విద్యాబోధన కేవలం ఉద్యోగం కాదు - సామాజిక బాధ్యత

ఉపాధ్యాయులు విద్యను బోధించడం కేవలం వృత్తిధర్మంగా ఉద్యోగ ధర్మంగా గాక సామాజిక బాధ్యతగా నిర్వహించాలని యు.టి.యఫ్. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ డి.రామిరెడ్డి ప్రకాశం జిల్లా కౌన్సిల్‌లో ప్రసంగిస్తూ చెప్పారు. సమాజంలో అత్యధికులుగా వున్న కష్టజీవుల బిడ్డలకు విద్య యొక్క ఫలితాలు ప్రయోజనాలు అందాలని దీనిని గమనంలో పెట్టుకొని ఉపాధ్యాయులు పనిచేయాలని ఆయన చెప్పారు.

కౌన్సిల్ సమావేశం జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ కె.వెంకటరావు అధ్యక్షతన జరిగింది. గడచిన సంవత్సరకాలంలోని సంఘకార్యకలాపాల నివేదికను ప్రధానకార్యదర్శి శ్రీ కె.ఆదినారయణ ప్రవేశపెట్టారు. పలువురు మండలశాఖల బాధ్యులు చర్చలలో పాల్గొని విలువైన సూచనలు చేశారు. కార్యదర్శి నివేదిక కౌన్సిల్ ఆమోదం పొందింది.

రాష్ట్రఅధ్యక్షులు శ్రీ డి.రామిరెడ్డి నిర్వహించిన ఎన్నికలలో ఈ క్రింది కార్యదర్శి వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది.

అధ్యక్షులు : శ్రీ కె.వెంకటరావు
ప్రధాన కార్యదర్శి : శ్రీ కె.ఆదినారాయణ
అసోసియేట్ అధ్యక్షులు : శ్రీ జి.శేషయ్య
కార్యదర్శులు : శ్రీయుతులు టి.నారాయణరావు, వి.పి. వెంకట సుబ్బయ్య, జి.రవీంద్రనాథరెడ్డి, యస్.కె.మస్తాన్, ఎ.సుబ్బారెడ్డి, కె.మాలకొండయ్య, పి.లూకయ్య, సిహెచ్.పి. వెంకటరెడ్డి, డి.రాజేంద్రబాబు, డి.వెంకటేశ్వరరెడ్డి, పి.నాగేశ్వరరావు, శ్రీమతి యన్.అనసూయ
రాష్ట్రకౌన్సిలర్లు : శ్రీయుతులు కె.వెంకటరావు, కె.ఆదినారాయణ, యం.కోటయ్య, యం.వెంకటేశ్వరరెడ్డి, టి.మల్లారెడ్డి, పి.అల్లారెడ్డి, యస్.కె. గౌస్ భాషా, కె.సత్యనారాయణ, బి.చెంచయ్య, జి.సి. బసిరెడ్డి, వి.మాలకొండారెడ్డి

ఖమ్మం జిల్లాశాఖ నూతన కార్యదర్శి వర్గం

యు.టి.యఫ్. ఖమ్మంజిల్లా కౌన్సిల్ సమావేశం 9.29.95న శ్రీ యన్.నారాయణ అధ్యక్షతన జరిగింది. జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీకె.కృష్ణయ్య గత సంవత్సరకాలంగా యు.టి.యఫ్. కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు. వివిధ మండలశాఖల బాధ్యులు చర్చలలో పాల్గొని సూచనలు చేశారు. నివేదిక ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. అనంతరం జరుపబడిన ఎన్నికలలో ఈ క్రింది కార్యదర్శి వర్గం ఏకగ్రీవంగా ఎన్నుకొనబడింది.

అధ్యక్షులు : శ్రీ కె.కృష్ణయ్య
ప్రధాన కార్యదర్శి : శ్రీ నాగటి నారాయణ
అసోసియేట్ అధ్యక్షులు : శ్రీ చావా రవి
కార్యదర్శులు : శ్రీయుతులు టి.వెంకటరావు,వి. పరబ్రహ్మం, సయ్యద్ జియాఉద్దీన్ అహమ్మద్, శ్రీమతి చావా చిట్టెమ్మ, ఐ.జగపతిరావు, బి.నర్సింహారావు, యస్.శ్రీరాం, జి.బిక్షపతి, జి.గోపాలకృష్ణ, జి.రాజశేఖర్, శ్రీమతి బి.ఉదయశ్రీ, యస్.కేశవరెడ్డి.
రాష్ట్ర కౌన్సిలర్లు : శ్రీయుతులు నాగటి నారాయణ, చావా రవి, టి.వెంకటరావు, సయ్యద్ జియా ఉద్దీన్ అహమ్మద్, బి.నర్సింహారావు, శ్రీమతి చావా చిట్టెమ్మ.

రంగారెడ్డి జిల్లా శాఖ నూతన కార్యదర్శి వర్గం

అధ్యక్షులు : శ్రీ ఆర్.నర్సింహాచారి

ప్రధానకార్యదర్శి : శ్రీ పి.మాణిక్‌రెడ్డి

అసోసియేట్ అధ్యక్షులు : శ్రీ యం.మార్క్

కార్యదర్శులు : శ్రీయుతులు డి.మల్లారెడ్డి, కె.ప్రభాకర్‌రెడ్డి, కె.లింగప్ప, యం.కరుణాకర్‌రెడ్డి, శ్రీమతి జి.సురేఖ, యల్.వెంకటయ్య,

రాష్ట్రకౌన్సిలర్లు : శ్రీ పి.మాణిక్‌రెడ్డి

మెదక్‌జిల్లా నూతన కార్యదర్శి వర్గం

అధ్యక్షులు : శ్రీ బి.బ్రహ్మయ్య

ప్రధానకార్యదర్శి : శ్రీ రియాజ్ అహమ్మద్ ఖాన్

అసోసియేట్ అధ్యక్షులు శ్రీ యం.డి. మునిరుద్దీన్

కార్యదర్శులు : శ్రీయుతులు పి.కృష్ణమూర్తి, యస్.డి.మొహియుద్దీన్, యన్.మల్లేశం, కె.కళావతి, డి.సత్యనారాయణ, షకీలా బేగం, యం.డి. జకీర్ హుస్సేన్, యం.వి.మధుసూదన్, కె.శ్రీశైలం, వి.యాదగిరి

ఐ.టి.డి.ఎ. సున్నిపెంట కార్యాలయం ఎదుట యు.టి.యఫ్. ధర్నా

యు.టి.యఫ్. మహబూబ్‌నగర్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో 5.2.97న ఐ.టి.డి.ఎ., సున్నిపెంట శ్రీశైలం ప్రాజక్టు ముందు ఉపాధ్యాయులు ధర్నా చేశారు. ధర్నా శిబిరాన్ని రాష్ట్ర కార్యదర్శి శ్రీ యస్.విజయకుమార్ ప్రారంభించారు. జిల్లా కార్యదర్శి శ్రీ ఆర్.పాండునాయక్ అధ్యక్షత వహించారు.

ఎ.పి.ఓ. డాక్టర్ వెంకటయ్య గారు శిబిరాన్ని సందర్శించి శిబిరంలో యు.టి.యఫ్. నాయకులతో సమస్యలపై చర్చలు జరిపారు. సంఘం పక్షాన రాష్ట్రకార్యదర్శి శ్రీ యస్.విజయకుమార్, జిల్లా కార్యదర్శి శ్రీ ఆర్.పాండునాయక్ ఆమ్రాబాద్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీ పర్వతాలు పాల్గొన్నారు.

నెలన్నరలోగా ఉపాధ్యాయుల సర్వీసు క్రమబద్ధీకరణకు చర్యలు గైకొంటామని, మధ్యాహ్న భోజన పథకం అమలులో ఏర్పడిన అవరోధాలను అధిగమించి సక్రమచర్యలు తీసుకొంటామని, ఉపాధ్యాయులకు యల్.టి.సి. సౌకర్యం కల్పిస్తామని, హెచ్.యు. అలవెన్సు కూడా పరిశీలించి యిస్తామని, వేతన కేంద్రాలను ఏర్పాటు చేసి వేతనాలు చెల్లిస్తామని, సరెండరు లీవుకు డబ్బు చెల్లిస్తామని, పాఠశాలలకు కంటింజెన్సీ నిధులు కేటాయిస్తామని, సర్వీసు రిజిర్వేషనులను అప్ టు డేట్ చేస్తామని ఎ.పి.ఓ.గారు హామీ యిద్దారు. చర్చలు ఫలవంతమైనందున రాష్ట్ర కార్యదర్శి విజయకుమార్ ఎ.పి ఓ.గారికి కార్యాలయ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేశారు.

ముమ్ముడివరం మండల కార్యాలయం ఎదుట ధర్నా

ముమ్ముడివరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి నిరంకుశ వైఖరికి నిరసనగా యు.టి.యఫ్. మండలశాఖ 30.12.96న ఉదయం 10 గంటలకు ధర్నా కార్యక్రమం చేపట్టింది. ధర్నా శిబిరాన్ని యు.టి.యఫ్. జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ ఆర్.వీరాస్వామి ప్రారంభించారు. శిబిరానికి శ్రీ డి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ జె.సత్యనారాయణ శిబిర నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీ జి.ఆంజనేయులు, రాష్ట్ర కౌన్సిలర్ ఐ.వెంకటేశ్వరరావు, సి.పి.యం. జిల్లా కార్యదర్శి శ్రీ నక్కా వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు శ్రీ పళ్ళా లక్ష్మణ్ కొమానపల్లి సర్పంచ్ శ్రీ శివశంకరప్రసాద్ తదితరులు శిబిరాన్ని సందర్శించారు. యం.పి.టి.సి. సభ్యులు శ్రీమతి యస్. నర్మద కూడా పాల్గొన్నారు.

మధ్యాహ్నం 12.30 గంటలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ బి. సత్యనారాయణ ఉపాధ్యాయ నాయకులను చర్చలకు పిలిచి శ్రీయస్.సూర్యనారాయణ అనే ఉపాధ్యాయునిపై యిస్తున్న మెమోలను ఉపసంహరించు కుంటున్నట్లు వ్రాతపూర్వకంగా తెలియజేయుటచే ధర్నా కార్యక్రమం విరమించబడింది.

ఐ.పోలవరం, అమలాపురం కాట్రేనికోన ఐనవిల్లి, అల్లవరం తదితర మండలాల నుండి యు.టి.యఫ్. ప్రతినిధులు వచ్చి ప్రత్యక్ష చర్యను జయప్రదం చేసినందుకు మండలశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ జె.సత్యనారాయణ కృతజ్ఞతలు తెలియచేశారు. ధర్నాలో 100మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై దౌర్జన్యం - నిందితుల అరెస్టు

3.1.97న ధవళేశ్వరం గ్రామపంచాయతీ ఆవరణలో జన్మభూమి కార్యక్రమంలో పాల్గొంటున్న ధవళేశ్వరం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ యం.వి.గోపాలరావు, యు.పి.పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీ జి.ఇ.డి. కుమార్‌లపై ఇరువురు వ్యక్తులు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రోద్బలంతో దౌర్జన్యం చేశారు. ఆ సమయంలో అక్కడున్న రాజమండ్రి రూరల్ మండలం యు.టి.యఫ్. అధ్యక్షులు శ్రీ ఎ.శేషు మరియు ఇతర ఉపాధ్యాయుల చొరవతో పోలీసు రిపోర్టు యిచ్చి పంచాయతీ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. యు.టి.యఫ్. జిల్లా శాఖ కార్యదర్శి శ్రీ పి.పుల్లయ్య రాజమండ్రి ఎ.డి.ఓ.ఆఫీసుకి వెళ్ళి సంప్రదింపులు జరుపగా ఆర్.డి.ఓ.గారు స్వయంగా ధవళేశ్వరం వచ్చి ఉపాధ్యాయులతో చర్చించి, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ని జన్మభూమి కార్యక్రమం నుండి తప్పించి, వేరొకరిని నియమించారు. నిందితులపై కేసు నమోదుచేసి కోర్టుకి పంపించారు. ఇందుకు సహకరించిన యస్.ఐ. జగదీశ్వరరావు నోడల్ ఆఫీసర్ శ్రీ జోన్సు మండల విద్యాశాఖాధికారి శ్రీ గంటా సత్యనారాయణ గారికి రాజమండ్రి రూరల్‌మండల ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ.యన్.ప్రేమ్‌కుమార్ కృతజ్ఞతలు తెలియచేశారు.

ఐక్య ఉపాధ్యాయ ప్రకటన రేట్లు

(ఒక నెలకు మాత్రం)

4వ టైటిల్ పేజీ	రూ. 5,000-00
3వ టైటిల్ పేజీ	రూ. 3,000-00
2వ టైటిల్ పేజీ	రూ. 3,000-00
లోన పూర్తి పేజీ	రూ. 2,000-00

యు.టి.యఫ్. మండల పట్టణ-శాఖల నిర్మాణం

మిడ్డిల్ మండలశాఖ : అధ్యక్షులు శ్రీయం.ఎ.అజీజ్ ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. వెంకటేశ్వర్లు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ యం. జంగయ్య, కార్యదర్శి శ్రీ బి. గట్టయ్య

వెల్లండ మండలశాఖ : అధ్యక్షులు శ్రీ వి. ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి జి.దేవదానం, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ యం.డి. మౌలాన, కార్యదర్శి శ్రీ ఎ.సుధాకర్‌రెడ్డి

చిల్లకూరు మండలశాఖ : అధ్యక్షులు శ్రీ ఎ.కేశవులు, ప్రధాన కార్యదర్శి శ్రీ బి. శేషయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ జి.రమణయ్య కార్యదర్శులు శ్రీ యం.వి. రమణయ్య, శ్రీ కె.మునిభాస్కర్, శ్రీ ఎ.కె,మనోహర్, శ్రీమతి పి.వి.సుబ్బమ్మ

పి.గన్నవరం మండలం : అధ్యక్షులు శ్రీ కె.వీరవెంకట్రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ సి.హెచ్. వెర్రియ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ సి.హెచ్. వెంకటేశ్వర్లు, కార్యదర్శులు శ్రీ జి.సత్యసాయిబాబా, శ్రీ జి.సాంబశివరావు, శ్రీ ఎన్,సత్యనారాయణరాజు, శ్రీ బి.హెచ్.రామచంద్రం, శ్రీ వి. ప్రకాశరావు, శ్రీమతి టి.సుజానికమ్మ.

రాజోలు మండలం : అధ్యక్షులు శ్రీ బి.ఎన్.స్వామి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఐ.సూర్యనారాయణ మూర్తి, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ పి.అబ్బులు, కార్యదర్శులు శ్రీ కె.రఘునాధరావు, శ్రీ కె.గణపతిరావు, శ్రీ యం.సుబ్బారావు.

కాజులూరు మండలం : అధ్యక్షులు శ్రీ పి.వి.రమణ, ప్రధాన కార్యదర్ధి శ్రీ డి. సదానందమూర్తి, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ సి.హెచ్.లక్ష్మణరావు, కార్యదర్శులు శ్రీ ఎస్.మారేశ్వరరావు, శ్రీ ఎస్.వి. రమణ కుమార్, శ్రీ సి.హెచ్.వి.వి.ఎస్.ఎస్. ఆంజనేయులు, శ్రీ డి.సత్యానందం, శ్రీ ఎం.యు.ఎస్.ప్రబాకరరావు, శ్రీమతి ఐ.సౌధామణి.

కాకినాడ రూరల్ మండలం : అధ్యక్షులు శ్రీ పి.సూర్యనారాయణ, ప్రధానకార్యదర్శి శ్రీ పి సోమన్న, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ ఎం.రాంబాబు, కార్యదర్శులు శ్రీ టి.అన్నారాము. శ్రీ పి.వి. నరసింహారావు, శ్రీ జి.సత్యనారాయణ.

కాకినాడ పట్టణం : అధ్యక్షులు శ్రీ వి. సత్యనారాయణరాజు, ప్రధానకార్యదర్శి శ్రీ యు.రాజశేఖర్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ సి.హెచ్.సూర్యనారాయణమూర్తి, కార్యదర్శులు, శ్రీ సి.హెచ్.వెంకటరమణ, శ్రీ జె.అప్పారావు, శ్రీ ఎస్.జి. రామకృష్ణ, శ్రీ ఆర్.గోవిందరావు, శ్రీ టి.వి. రాఘవరావు మహిళా విభాగం కార్యదర్శి శ్రీమతి సి.హెచ్.పద్మ.

సామర్లకోట పట్టణం : అధ్యక్షులు శ్రీ వై.ప్రభాకరరావు, ప్రధానకార్యదర్శి శ్రీ జి వి.వి. ప్రసాదరావు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ టి.సాయిరామకృష్ణ కార్యదర్శి శ్రీ ఆర్. శ్రీనివాసరాజు, మహిళావిభాగం కార్యదర్శి శ్రీమతి ఎన్.జయభారతి.

కిర్లంపూడి మండలం : అధ్యక్షులు శ్రీ ఓ.నాగేశ్వరరావు, ప్రధానకార్యదర్శి శ్రీ పి.జి.గోపాలరావు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ ఎన్.సత్యనారాయణ, కార్యదర్శి శ్రీ టి.జి.వాషింగ్టన్, మహిళావిభాగం కార్యదర్శి శ్రీమతి ఎన్.వి. పద్మావతి

అనపర్తి మండలం : అధ్యక్షులు శ్రీ యం. బసివిరెడ్డి, ప్రధానకార్యదర్శి శ్రీ కె.జార్జివిక్టర్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కె.తాతారావు, కార్యదర్శులు శ్రీ ఐ.రామాదిత్యశర్మ శ్రీ పి.సత్యనారాయణమూర్తి, శ్రీ యం.రామారెడ్డి.

ఏలేశ్వరం మండలం : అధ్యక్షులు శ్రీ ఎన్.నారాయణమూర్తి, ప్రధానకార్యదర్శి శ్రీ ఎం.రాంబాబు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ ఎస్.దొరయ్య, కార్యదర్శులు శ్రీ వి.వెంకటరమణ, శ్రీ ఎం. కెనడీబాబు, శ్రీ బి.తమ్మారావు.

కపిలేశ్వరపురం మండలం : అధ్యక్షులు శ్రీ డి.వి. రాఘవులు, ప్రధానకార్యదర్శి శ్రీ జి.తాతారావు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ జి.వి.పి. రంగారావు, కార్యదర్శులు శ్రీ కె.శామ్యూల్, శ్రీ కె.ఎం.ఎస్.వి.వి. రఘురాముడు, శ్రీ కె.ఎస్.పి. రామారావు

రాజమండ్రి రూరల్ మండలం : అధ్యక్షులు శ్రీ ఎ.శేషు, ప్రధాన కార్యదర్శి శ్రీ యి.ఎన్.ప్రేమకుమార్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ పి.భాస్కరరావు, కార్యదర్శులు శ్రీ ఎం.కృపానందం, శ్రీ కె.సూర్యనారాయణ మూర్తి, శ్రీ ఎం.ఎ.వి.ఎల్.ఎన్.ప్రసాద్, శ్రీ జి.ధన్యకుమార్ శెట్టి, శ్రీ పి.ఆంథోని, మహిళావిభాగం కార్యదర్శి శ్రీమతి కె. ప్రభావతి.

కడియం మండలం : అధ్యక్షులు శ్రీ డి. పురుషోత్తం, ప్రధానకార్యదర్శి శ్రీ కె.వీరభద్రరావు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ పి.పుల్లయ్య కార్యదర్శులు శ్రీ కె.వీర్రాజు, శ్రీ ఎస్. ఇజ్రాయేలు మహిళావిభాగం కార్యదర్శి శ్రీమతి పి. శ్రీ శారద.

దేవీపట్నం మండలం : అధ్యక్షులు శ్రీ ఎ.వి.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.రామారావు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ ఎ.ఎస్.ఎస్.ఎన్.మూర్తి, కార్యదర్శులు ఎం. నాగేశ్వరరావు, శ్రీ టి. నరసింహమూర్తి, శ్రీ కె.త్రిమూర్తులు, మహిళావిభాగం కార్యదర్శి శ్రీమతి టి. ఆనందజ్యోతి.

ఆలమూరు మండలం : అధ్యక్షులు శ్రీ జి.భద్రరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ పి.శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ యు.పట్టాభిరామయ్య కార్యదయ్శలు శ్రీ జి.ధనరాజు, శ్రీ వై.వెంకటరాజు, శ్రీ కె.ఆర్.బి. మంత్రి, మహిళావిభాగం కార్యదర్శి శ్రీమతి ఆర్.లక్ష్మి.

పెదపూడి మండలం : అధ్యక్షులు శ్రీ వి.వి. సూర్యనారాయణ రాజు, ప్రధానకార్యదర్శి శ్రీ జి.సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ సి.హెచ్. జాన్‌మార్కు, కార్యదర్శులు శ్రీ జి.రామకృష్ణ, క్షమతి కె.విజయకుమారి, శ్రీ పి.జానకిరాం.

పిఠాపురం పట్టణం : అధ్యక్షులు శ్రీ టి. లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ వి.ఎం. నాగేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ పి.నాగేశ్వరరావు, కార్యదర్శి శ్రీ షేక్‌బాజ్జీ.

అమలాపురం మండలం : అధ్యక్షులు శ్రీ డి. శ్రీరామమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఐ.వెంకటేశ్వరరావు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ జి.వి.ఎల్.ఎన్.శర్మ కార్యదర్శులు శ్రీ కె.సత్యనారాయణ, శ్రీ బి.ఎస్.ఆర్.ప్రసాద్, శ్రీ జి.వి.గోపాలకృష్ణ, శ్రీ వి.భానోజీరావు, శ్రీ కె.రాజబాబు.

పెద్దాపురం మండలం : అధ్యక్షులు శ్రీ కె.ఎల్.జి.రత్నం, ప్రధానకార్యదర్శి శ్రీ పి.వీరభద్రరావు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ సి.హెచ్.జె.సాల్మన్‌రాజు, కార్యదర్శులు శ్రీ ఎస్.ప్రసన్నకుమార్, శ్రీ బి.విష్ణు, శ్రీ సి.హెచ్.అప్పారావు.

సీతానగరం మండలం : అధ్యక్షులు ఎస్.వెంకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీ డి.వి. సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ పి.వి. సుబ్బరాజు, కార్యదర్శులు శ్రీ కె.వి.ఆర్.కుమార్, శ్రీ ఎన్.చక్రవర్తి, శ్రీ ఎస్.వి. రమణమూర్తి, మహిళావిభాగం కార్యదర్శి శ్రీమతి ఆర్.పి. దేవవాణి.

రంగంపేట మండలం : అధ్యక్షులు శ్రీ కె.అచ్చారావు, ప్రధాన కార్యదర్శి, శ్రీ వి.ఎస్.భాస్కరరావు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ జి. చిట్టిరాజు, కార్యదర్శులు శ్రీ ఎం.రాజు, శ్రీ సి.హెచ్. వీర్రాజు.

రాజవొమ్మంగి మండలం : అధ్యక్షులు శ్రీ ఎన్.విశ్వనాథరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ పి.సత్యనారాయణ మూర్తి, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ ఎ.ఇమ్మానియేలు కార్యదర్శులు శ్రీ కె.ఎన్. అప్పారావు, శ్రీ యస్.అప్పారావు, శ్రీ పి.నాగేశ్వరరావు.

గండేపల్లి మండలం : అధ్యక్షులు శ్రీ ఎస్.డేవిడ్ రాజు, ప్రధాన కార్యదర్శి శ్రీ కె.ఎస్.ఎస్.ప్రసాద్, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ కె.సుబ్బారావు, కార్యదర్శి శ్రీ ఎ.ఎస్.వి.ఎస్.ఎల్.కె.ఎస్.శాస్త్రి.

మండపేట మండలం : అధ్యక్షులు శ్రీ బి. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీ పి.భాస్కరరావు అసోసియేట్ అధ్యక్షులు శ్రీ సి.హెచ్.నూరిబాబు కార్యదర్శులు శ్రీ గంటి వీర్రాజు, శ్రీ యన్.ఆంజనేయులు, శ్రీ ఎ.వెంకటేశ్వరరావు.

సామర్లకోట మండల శాఖ : అధ్యక్షులు శ్రీ పి.సత్తిరాజు, ప్రధానకార్యదర్శి శ్రీ వి.రామానుజాచారులు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ యస్.సూర్యనారాయణ, కార్యదర్శులు శ్రీ కె.పోతురాజు, శ్రీ కె.భాస్కరరావు, శ్రీ యస్.వి.రామారెడ్డి.

శామల్యాపురం మండలశాఖ : అధ్యక్షులు శ్రీ జి.సుబ్రహ్మణ్యాచారి, ప్రధాన కార్యదర్శి శ్రీ బి.సుబ్రహ్మణ్యం, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ సి.హెచ్.హరిబాబు, కార్యదర్శి శ్రీ సి.హెచ్.నాగేశ్వరరావు.

బొల్లాపల్లి మండలశాఖ : అధ్యక్షులు శ్రీ వి.రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీ యం.రామచంద్రారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ జె.జీవన్‌కిరణ్, కార్యదర్శి శ్రీ వి.బాలాజీనాయక్.

ఈపూరు మండలశాఖ : అధ్యక్షులు ఎ.పూర్ణచంద్రరావు, ప్రధానకార్యదర్శి శ్రీజి.శ్రీనివాసరావు, అసోసియేట్ అధ్యక్షులు శ్రీ యల్.శ్రీనివాసరావు, కార్యదర్శి శ్రీ హనుమయ్య.

